చదవండి.. చదివించండి..
నేటి శుభోదయ
ప్రతిక్షణం.. ప్రజల కోసం...
నిజమైన వార్తలు... నమ్మకమైన పత్రిక
నిరపేక్ష వార్తలు | నిజాయితీ జర్నలిజం | ప్రజల గొంతుక
వార్తలు, ప్రకటనల కోసం సంప్రదించండి
మా వెబ్‌సైట్ www.netishubhodaya.com
వాట్సాప్ 96965 71571
మీ నమ్మకం.. మా బాధ్యత.. శుభోదయంతో ప్రతి ఉదయం ప్రగతివైపు!

RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

GK MEDIA Voice of People
CHANNEL NO. 433
SSLC CABLE NETWORK
SSLC కేబుల్ నెట్‌వర్క్‌లో వస్తుంది

ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 175 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | శనివారం 15 - ఆగష్టు - 2026 | వెల రూ. 5 /-

# నిర్యాణం

ది. 6-8-2026 గురువారం ఉదయం గం॥ 10-55 ని॥కు

నా భార్య

## శ్రీమతి మోర పద్మ గారు



స్వర్గస్తురాల్లైని తెలియజేయుటకు చింతిస్తున్నాము

**పెద్దకర్మ :** ది. 15-08-2026 శనివారం రోజున

**కార్యస్థలం :** మా స్వగ్రహము, నేలకొండపల్లి.

**శద్దటంతీ :** మధ్యాహ్నం 12 గం॥ల నుండి శ్రీకర గార్డన్స్, నేలకొండపల్లి, ఖమ్మం జిల్లా నుండి జరుగును. కావున తెలియపరస్తునెగరది.

**కుమారుడు - కోడలు**

మోర్ల సురేందర్ - మానస

**ఇట్లు**

## మోర మల్లయ్య

కుమార్తె - అల్లుడు, మనుమలు, మనుమరాళ్లు మరియు కుటుంబ సభ్యులు

సెల్ : 9848180826, 9963615183

నేలకొండపల్లి, ఖమ్మం జిల్లా.

## శ్రీమతి మోర పద్మ గారు

మీకు పత్రృప్రచేస్తున్నందులకు ధన్యవాదములు





RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 175 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | శనివారం 15 - ఆగష్టు - 2026 | వెల రూ. 5 /-


## ఫీజుల విధానంలో విప్లవాత్మక మార్పులు

**సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన**

- ఇకపై ఏటా విద్యార్థుల ఖాతాల్లో ముందస్తుగా రూ. 2,400 కోట్ల ఫీజు రీయింబర్స్-మెంట్ నిధులు జమ
- ఫీజులు చెల్లించలేదనే కారణంతో విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లను ఆపడానికి వీల్లేదు
- మారుతున్న కాలానికి అనుగుణంగా యువత సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి - సీఎం రేవంత్ రెడ్డి

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** విద్యార్థులకు శుభవార్త. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ఇకనుంచి ప్రతి ఏటా అడ్వాన్స్‌గా విద్యార్థుల ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విద్యార్థులు ప్రత్యేకంగా అడగాల్సిన అవసరం లేకుండా, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి డబ్బులను ముందుగానే వారి ఖాతాల్లో జమ చేస్తామని వెల్లడించారు. నెక్లెస్ రోడ్, హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన జ్యోతీరావు పూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాలను ముఖ్యమంత్రి ఆవిష్కరించి ఆ మహనీయులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అజరుద్దీన్, సలహాదారులు కే కేశవ రావు, వీ హనుమంత రావు, ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా హెచ్‌ఎండీఏ మైదానంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "ఫీజులు కట్టలేదని, యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఆపడానికి వీలులేదు. విద్యార్థులు అడక్కుండానే వారి ఖాతాలో డబ్బులు వేస్తాం. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి ఈ విద్యా సంవత్సరం నుంచి ముందస్తుగా బ్యాంకు ఖాతాల్లో సిద్ధంగా పెడుతున్నాం. ఈ విధానాన్ని ప్రక్షాళన చేసి, ప్రతి ఏటా రూ. 2,400 కోట్లు విద్యార్థుల ఖాతాల్లో వేసి ఈ పథకాన్ని మరింత పారదర్శకంగా అమలు ......



2

## వికసిత భారత్, ఆపరేషన్ సిందూర్, పేపర్ లీక్ లు..

**జాతినుద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం**



- 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవం - జాతిని ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి
- 2047 నాటికి 'వికసిత్ భారత్' సాధనకు సమష్టిగా కృషి చేయాలని పిలుపు
- ఉగ్రవాదులకు 'ఆపరేషన్ సిందూర్' గట్టి సందేశం పంపిందన్న ముర్ము
- పరీక్షల విధానంలో పారదర్శకతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ

2

## రాష్ట్రపతి ప్రసంగం దేశ బలానికి నిదర్శనం : ప్రధాని మోదీ



- స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంపై రాష్ట్రపతికి ప్రధాని మోదీ ప్రశంసలు
- రాష్ట్రపతి ప్రసంగం దేశ సుస్థిరతను ప్రతిబింబిస్తోందన్న ప్రధాని
- గత పదేళ్లలో సాధించిన అభివృద్ధిని ప్రస్తావించిన రాష్ట్రపతి
- మహిళలు, యువత, పేదల సంక్షేమ పథకాలపై ప్రత్యేక ప్రస్తావన

2

## పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ప్రధాని మోదీ అడిగిన తొలి ప్రశ్న ఇదే..! : అజిత్ దోవల్

- పహల్గాం దాడిపై తొలిసారి మాట్లాడిన అజిత్ డోభాల్
- దాడి వెనుక సూత్రధారి ఎవరని ప్రధాని మోదీ అడిగారని వెల్లడి
- ఆపరేషన్ సిందూర్ పేరిట 9 ఉగ్రశిబిరాలపై భారత్ దాడి
- నిందితులను వేగంగా గుర్తించిన నిఘా వర్గాలపై ప్రశంసలు

**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ మారణకాండలో 26 మంది బలయ్యారు. ఈ దాడి జరిగిన వెంటనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎలా స్పందించారు, ఆయన అడిగిన తొలి ప్రశ్నలు ఏంటి అనే కీలక విషయాలను జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తాజాగా వెల్లడించారు. భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై రూపొందించిన ఒక డాక్యుమెంటరీలో ఆయన తొలిసారి కెమెరా ముందు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆనాటి ఘటనలను, తెరవెనుక జరిగిన పరిణామాలను వివరించారు. పహల్గామ్ దాడి జరిగిన సమయంలో ప్రధాని మోదీ విదేశీ .....



2

## ఆదిత్య-ఎల్1 అద్భుత పరిశోధన..

- సూర్యుడి అతిపెద్ద రహస్యంపై కీలక ఆధారాలు!



సూర్యుడి కరోనా వేడి రహస్యంపై కీలక ఆధారాలు సేకరించిన ఆదిత్య ఎల్1

భారత్ తొలి సోలార్ మిషన్ పరిశోధనలో వెల్లడైన కొత్త విషయాలు

ఉపరితలం కన్నా వాతావరణం కొన్ని మిలియన్ డిగ్రీలు వేడిగా ఉండటానికి కారణాలపై అధ్యయనం

సౌర తుఫాన్ల తర్వాత శక్తి ఎలా భర్తీ అవుతుందో వివరించిన భారత శాస్త్రవేత్తలు

2

## 'రెడ్ లైన్' దాటితే వరల్డ్ మ్యాప్‌లోనే ఉండరు..

## పాకిస్థాన్‌కు భారత నేతల తీవ్ర హెచ్చరిక

- సింధు జలాల ఒప్పందంపై హెచ్చరించిన పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్
- ఇది తమ దేశానికి 'రెడ్ లైన్' అని వ్యాఖ్య
- తీవ్రంగా స్పందించిన భారత రాజకీయ పక్షాలు
- దుస్సాహసాలకు పాల్పడితే భూమండలంపైనే లేకుండా పోతారని ఘాటు హెచ్చరిక
- ఉగ్రవాదం ఆపేవరకు ఒప్పందం పునరుద్ధరణ అసాధ్యమని భారత్ స్పష్టం

**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో పాకిస్థాన్ చేసిన బెదిరింపు వ్యాఖ్యలపై భారత రాజకీయ నేతలు తీవ్రంగా స్పందించారు. ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా పాకిస్థాన్‌ను ప్రపంచ పటం నుంచే తుడిచిపెడతామని పార్టీలకతీతంగా నేతలు ముక్తకంఠంతో హెచ్చరించారు. సింధు జలాల అంశం తమ దేశానికి "రెడ్ లైన్" అని, ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలకు భారత నేతలు .....



2



- గోదావరి పుష్కరాలపై రేవంత్ సర్కారు ఫోకస్
- సెప్టెంబర్ మొదటి వారం నుంచి పనులు ప్రారంభించాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశం
- రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక అధికారుల నియామకం

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి నుంచే సన్నాహాలు ప్రారంభించింది. ఈ పుష్కరాల పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయించినట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. సెప్టెంబర్ మొదటి వారంలోనే పనులు ప్రారంభించి, ఆగస్టు నెలాఖరు నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో 'గోదావరి పుష్కరాలు-2027'పై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశానికి మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు,....

2

## ప్రజలకు అందుబాటులోకి సనత్‌నగర్ 'టిమ్స్'.. 17న ప్రారంభించనున్న రేవంత్‌రెడ్డి

- రూ.1,070 కోట్ల వ్యయంతో 1,082 పడకలతో నిర్మాణం
- మొదట 582 పడకలతో సేవలు
- అక్టోబర్‌కు పూర్తిస్థాయిలో అందుబాటు
- నిమ్స్ తరహాలో స్వయంప్రతి-పత్తి హోదాతో కార్యకలాపాలు




**నేటి శుభోదయ, హైదరాబాద్ :** నగర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో నిర్మించిన సనత్‌నగర్‌లోని మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎంసీఆర్ టిమ్స్) ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ నెల 17వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని అధికారికంగా ప్రారంభించనున్నారు. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వ ఛాతీ ఆసుపత్రి ప్రాంగణంలో 22.6 ఎకరాల విస్తీర్ణంలో రూ.1,070 కోట్ల భారీ బడ్జెట్‌తో దీన్ని నిర్మించారు. మొత్తం 1082 పడకల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ ఆసుపత్రిలో తొలిదశలో 582 పడకలతో సేవలను ప్రారంభించనున్నారు. మిగిలిన 500 పడకలు ఈ ఏడాది అక్టోబర్ నాటికి అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. ఇప్పటికే మే నెల నుంచి ఓపీ విభాగంలో ట్రయల్ రన్ నిర్వహిస్తుండగా, రోజూ 200 నుంచి 250 మంది వరకు రోగులు చికిత్స పొందుతున్నారు. ఈ ఆసుపత్రి ప్రధానంగా నాలుగు కీలక విభాగాలకు కేంద్రంగా నిలవనుంది. కార్డియాక్ (గుండె సంబంధిత), నెఫ్రాలజీ-యూరాలజీ (మూత్రపిండాల సంబంధిత), అవయవ మార్పిడి, ట్రామా విభాగాల్లో ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నారు. వీటికి అనుబంధంగా మరో 37 విభాగాలు పనిచేస్తాయి. ఈ ఆస్పత్రికి నిమ్స్ తరహాలోనే స్వయంప్రతిపత్తి హోదా కల్పించారు.

## పహలామ్ ఉగ్రదాడి తర్వాత ప్రధాని మోదీ అడిగీన తొలి ప్రశ్న ఇదే..! : అజిత్ దోవల్

**మొదటిపేజీ తరువాయి..** పర్యటనలో ఉన్నారు. ఆయన తిరిగి రాగానే విమానాశ్రయంలోనే అధికారులతో సమావేశమయ్యారని దోవల్ తెలిపారు. "ప్రధాని తిరిగి రాగానే, విదేశాంగ కార్యదర్శి ఆయనకు స్వాగతం పలికారు. అక్కడే ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలను తెలుసుకున్నారు. ఆ తర్వాత నన్ను అడిగిన మొదటి ప్రశ్న.. 'ఇది ఎవరు చేశారు? దీని వెనుక ఉన్న సూత్రధారి ఎవరు? దాడికి పాల్పడింది ఎవరో మనం కచ్చితంగా తెలుసుకోవాలి. ఆ వివరాలు నాకు వెంటనే కావాలి' అని ఆదేశించారు" అని దోవల్ ఆనాటి సంభాషణను గుర్తుచేసుకున్నారు. ప్రధాని ఆదేశాలతో రంగంలోకి దిగిన భారత నిఘా సంస్థలు అద్భుతంగా పని చేశాయని దోవల్ ప్రశంసించారు. "మన నిఘా సంస్థలకు ధన్యవాదాలు. వారు చాలా తక్కువ సమయంలోనే దాడి వెనుక ఉన్నది ఎవరో తేల్చారు" అని ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్రపతి ప్రసంగం దేశ బలానికి నిదర్శనం : ప్రధాని మోదీ

**మొదటిపేజీ తరువాయి..** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతినుద్దేశించి చేసిన ప్రసంగంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. రాష్ట్రపతి ప్రసంగంలోని ఆలోచనలు దేశ బలానికి, ప్రతి భారతీయుడి ఆకాంక్షలకు నిదర్శనమని ఆయన కొనియాడారు. శుక్రవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ప్రధాని స్పందించారు. "స్వాతంత్ర్య దినోత్సవ వేళ రాష్ట్రపతి చాలా ఉత్తేజకరమైన, ఆలోచింపజేసే ప్రసంగం చేశారు. ఆమె ఆలోచనలు మన దేశ శక్తిని, ప్రతి భారతీయుడి ఆకాంక్షలను ప్రతిబింబిస్తాయి. వికసిత భారత్ నిర్మాణం కోసం పునరంకిత భావంతో పనిచేయడానికి ఆమె సందేశం మనందరికీ స్ఫూర్తినిస్తుంది" అని ప్రధాని తన పోస్టులో పేర్కొన్నారు. అంతకుముందు, తన ప్రసంగంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గత దశాబ్ద కాలంలో దేశం సాధించిన ప్రగతిని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ, భారతదేశం వేగవంతమైన, సమ్మిళిత ఆర్థిక వృద్ధిని సాధించిందని తెలిపారు. "వికాస్ మరియు విరాసత్" (అభివృద్ధి, వారసత్వం) సమన్వయంతో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. 'వికసిత భారత్ @ 2047' లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజలందరూ సమష్టిగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలు, యువత, పేదలు, రైతుల సంక్షేమ పథకాలను రాష్ట్రపతి ప్రముఖంగా ప్రస్తావించారు. గత పదేళ్లలో 25 కోట్లకు పైగా ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని గుర్తుచేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక సమ్మిళిత పథకమైన 'ప్రధానమంత్రి జన్ ధన్ యోజన' కింద సుమారు 59 కోట్ల మంది బ్యాంకు ఖాతాలు తెరిచారని, వీరిలో 32 కోట్లకు పైగా మహిళలు ఉన్నారని వివరించారు. మహిళా రిజర్వేషన్ చట్టం ద్వారా రాజకీయాల్లో వారి భాగస్వామ్యం పెరిగిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తోందని అన్నారు. ఇటీవల జరిగిన పేపర్ లీక్ ఘటనలను ప్రస్తావిస్తూ, పరీక్షా వ్యవస్థలో అవకతవకలను అరికట్టి, పారదర్శకతను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని యువతకు భరోసా ఇచ్చారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించడం వల్ల పెట్టుబడులు పెరిగి, ఉద్యోగ అవకాశాలు మెరుగయ్యాయని తెలిపారు. దేశ జనాభాలో 65 శాతం మంది 35 ఏళ్లలోపు వారేనని, వారి శక్తితో స్టార్టప్ వ్యవస్థ దేశ స్వర్ణ భవిష్యత్తుకు బాటలు వేస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రపంచ యవనికపై భారత్‌ను అగ్రగామిగా నిలబెట్టేందుకు పౌరులందరూ తమ వంతు కృషి చేయాలని రాష్ట్రపతి తన ప్రసంగంలో పిలుపునిచ్చారు.

## ఆదిత్య-ఎల్1 అద్భుత పరిశోధన..

### - సూర్యుడి అతిపెద్ద రహస్యంపై కీలక ఆధారాలు!

**మొదటిపేజీ తరువాయి..** భారత అంతరిక్ష పరిశోధనలో ప్రతిష్ఠాత్మకమైన ఆదిత్య-ఎల్1 సౌర యాత్ర అద్భుతమైన ఫలితాలను అందిస్తోంది. సూర్యుడికి సంబంధించి దశాబ్దాలుగా అంతుచిక్కని ఓ అతిపెద్ద రహస్యాన్ని ఛేదించే దిశగా కీలక సమాచారాన్ని భారత శాస్త్రవేత్తలు కనుగొన్నారు. సూర్యుడి ఉపరితలం కన్నా దాని బాహ్య వాతావరణం (కరోనా) మిలియన్ల డిగ్రీల మేర అత్యంత వేడిగా ఎందుకు ఉంటుందనే మిస్టరీపై ఈ పరిశోధన కొత్త విషయాలను తెరపైకి తెచ్చింది. భారత్ మొట్టమొదటిసారిగా సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ప్రయోగించిన ఆదిత్య-ఎల్1 నుంచి అందిన డేటాను విశ్లేషించిన శాస్త్రవేత్తలు ఈ వివరాలను వెల్లడించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ (ఐఐఏ)కు చెందిన ప్రొఫెసర్ ఆర్. రమేశ్ నేతృత్వంలోని బృందం చేసిన ఈ అధ్యయన వివరాలు ప్రఖ్యాత 'ఆస్ట్రోఫిజికల్ జర్నల్ లెటర్స్'లో ప్రచురితమయ్యాయి. శాస్త్రవేత్తలను ఎన్నో ఏళ్లుగా వేధిస్తున్న ప్రశ్న.. సూర్యుడి ఉష్ణోగ్రత తీరు. సూర్యుడి కేంద్రంలో దాదాపు 1.5 కోట్ల డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉంటుంది. కానీ, మన కంటికి కనిపించే ఉపరితలం (ఫొటోస్ఫియర్) వద్ద కేవలం 5,500 డిగ్రీలు మాత్రమే ఉంటుంది. ఆశ్చర్యకరంగా, ఉపరితలానికి ఎంతో దూరంలో ఉండే బాహ్య వాతావరణమైన కరోనాలో ఉష్ణోగ్రత సుమారు 20 లక్షల డిగ్రీల సెల్సియస్ ఉంటుంది. కొన్నిసార్లు ఇది ఏకంగా 4 కోట్ల డిగ్రీలకు కూడా చేరుకుంటుంది. వేడి పుట్టే కేంద్రం నుంచి దూరంగా వెళ్లేకొద్దీ ఉష్ణోగ్రత తగ్గాల్సింది పోయి, ఇలా విపరీతంగా పెరగడం భౌతిక శాస్త్ర నిబంధనలకు విరుద్ధంగా అనిపించడంతో ఇది సౌర శాస్త్రంలో ఓ పెద్ద మిస్టరీగా మిగిలిపోయింది.

## వికసిత భారత్, ఆపరేషన్ సిందూర్, పేపర్ లీక్ లు..

### - జాతినుద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం

**మొదటిపేజీ తరువాయి..**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం సాయంత్రం జాతినుద్దేశించి ప్రసంగించారు. గడిచిన దశాబ్దంలో ప్రపంచ అనిశ్చితుల మధ్య కూడా దేశం వేగవంతమైన, సమ్మిళిత వృద్ధిని సాధించిందని కొనియాడారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించేందుకు దేశ ప్రజలంతా సమష్టిగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న కఠిన వైఖరిని, అంతర్గత భద్రతలో సాధించిన విజయాలను, ఆర్థిక ప్రగతిని ఆమె తన ప్రసంగంలో ప్రముఖంగా ప్రస్తావించారు. ఉగ్రవాదులు, వారికి ఆశ్రయం కల్పిస్తున్న దేశాలపై భారత్ తీసుకున్న నిర్ణయాత్మక చర్యలను రాష్ట్రపతి ప్రశంసించారు. 'ఆపరేషన్ సిందూర్', సింధు జలాల ఒప్పందం నిలిపివేత వంటివి చరిత్రాత్మక నిర్ణయాలని అభివర్ణించారు. "ఆపరేషన్ సిందూర్ మన సైనిక దళాల అసమాన పరాక్రమానికి నిదర్శనం. ఉగ్రవాదంపై భారత సైన్యం ఎంత కచ్చితత్వంతోనైనా చర్యలు తీసుకోగలదని ఈ ఆపరేషన్ నిరూపించింది. ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా, వారి చర్యల పర్యవసానాలను ఎదుర్కోక తప్పదని ఇది గట్టి సందేశం పంపింది" అని ఆమె స్పష్టం చేశారు. ఉగ్రవాదానికి ఆశ్రయం కల్పిస్తున్న దేశంతో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం దేశ ప్రయోజనాల రీత్యా, ముఖ్యంగా రైతుల శ్రేయస్సు దృష్ట్యా తీసుకున్న కీలకమైన ముందడుగు అని తెలిపారు. గడిచిన పదేళ్లలో దేశం "వికాస్, విరాసత్" (అభివృద్ధి, వారసత్వం) రెండింటినీ సమన్వయం చేసుకుంటూ వేగంగా పురోగమించిందని రాష్ట్రపతి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా 25 కోట్లకు పైగా ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక సమ్మిళిత పథకమైన 'ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన' కింద దాదాపు 59 కోట్ల మంది బ్యాంకు ఖాతాలు తెరిచారని, వీరిలో 32 కోట్లకు పైగా మహిళలు ఉన్నారని వివరించారు. మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించడం వల్ల పెట్టుబడులు ఆకర్షించడమే కాకుండా, ఉపాధి అవకాశాలు కూడా పెరిగాయని ఆమె పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పేపర్ లీక్ ఘటనలను ప్రస్తావిస్తూ, పరీక్షా వ్యవస్థలో అవకతవకలను అరికట్టి పారదర్శకతను పాటిస్తామని ప్రభుత్వం కృషి చేస్తోందని యువతకు భరోసా ఇచ్చారు. దేశ జనాభాలో 65 శాతం ఉన్న 35 ఏళ్లలోపు యువతే స్టార్టప్ వ్యవస్థకు చోదక శక్తిగా నిలుస్తోందని, దేశ ఉజ్వల భవిష్యత్తుకు వారే సారథులని కొనియాడారు. మహిళా రిజర్వేషన్ చట్టం ద్వారా రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరిగి ప్రజాస్వామ్య పునాదులు బలపడుతున్నాయని అన్నారు. క్రీడల నుంచి రక్షణ రంగం వరకు మహిళలు సాధిస్తున్న విజయాలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. దేశంలో మావోయిజం అంతం కావడం ఒక చారిత్రాత్మక విజయమని రాష్ట్రపతి అభివర్ణించారు.

## గోదావరి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు..

### రూ.1000 కోట్లు కేటాయించిన తెలంగాణ ప్రభుత్వం

**మొదటిపేజీ తరువాయి..** పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. పుష్కరాల ఏర్పాట్లపై శాఖల వారీగా జరుగుతున్న పురోగతిని కమిటీ సభ్యులు సమీక్షించి, అధికారులకు కీలక సూచనలు చేశారు. భక్తుల రద్దీ అత్యధికంగా ఉండే 'టైర్-1' ప్రాంతాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. కీలక ప్రాంతాల్లో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడొద్దని, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా సీనియర్ అధికారులు బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు దేవాదాయ శాఖ ప్రత్యేక డాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రహదారుల అనుసంధానంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి, స్థానిక నిధులతో పనులు పూర్తి చేయాలన్నారు. పుష్కరాల ఏర్పాట్లలో స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా అధికారులు, పండితులను భాగస్వాములను చేయాలని సూచించారు. భక్తులకు సేవ చేసేందుకు ఆసక్తి ఉన్న స్వచ్ఛంద, ప్రైవేట్ సంస్థలను ముందుగానే గుర్తించాలన్నారు.

## ఫీజుల విధానంలో విప్లవాత్మక మార్పులు..

**మొదటిపేజీ తరువాయి..** చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది" అని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. "ఒకప్పుడు ఇంజనీరింగ్, డాక్టర్ డిగ్రీ సర్టిఫికెట్ ఉంటే ఉద్యోగాలు వచ్చేవి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. స్కిల్స్ ఉంటే ఉద్యోగాలు వస్తాయి. అందుకే నర్సరీ నుండి 12వ తరగతి వరకు విద్య, ఆ తర్వాత స్కిల్స్ నేర్పాలి. సాంకేతిక నైపుణ్యం ఉన్న వారికి ఈ సమాజం రెడ్ కార్పెట్ పరుస్తుంది. కేవలం సర్టిఫికెట్ ఉంటే ఉద్యోగం వస్తుందో రాదో.. చెప్పలేం" అని పేర్కొన్నారు. "ప్రభుత్వం సాంకేతిక నైపుణ్యం కోసం సంపూర్ణమైన అవగాహనతో ముందుకు వెళ్తున్నది. ఏటీసీలు, పాలిటెక్నిక్, స్కిల్స్ యూనివర్సిటీ.. ఇతర సాంకేతిక నైపుణ్యాలు నేర్చుకోండి. ఆడపిల్లలు నర్సింగ్ చదువుకుంటే రూ. 2 లక్షలతో జపాన్, జపాన్, సౌత్ కొరియా లాంటి దేశాల్లో ఉద్యోగాలు ఎదురు చూస్తు న్నాయి. ఇప్పుడు చదువుల్లో పోటీ పెరిగింది. చాలా మందికి 90 శాతం పైగా మార్కులు వస్తున్నాయి. చదువు మాత్రమే కాదు. సాంకే తిక నైపుణ్యంలో రాణించే వారూ ఉంటారు. కొందరు క్రీడల్లో రాణించే వారుంటారు. మట్టిలో మాణిక్యాలు ఉంటాయి" అని పేర్కొన్నారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు కోటి రూపాయల నగదు బహుమతిని అందిస్తామని ముఖ్యమంత్రి బాక్సింగ్ చాంపియన్ కు నిఖత్ జరీన్, సిరాజ్, దీప్తి దివాంజీలను ఉదహరించారు. "మీరూ క్రీడల్లో రాణించండి. రాష్ట్ర స్థాయిలో మెడల్స్ సాధించండి. దేశ స్థాయిలో గౌరవాన్ని తీసుకురాండి. ఒలింపిక్స్‌లో మెడల్స్ సాధించండి. ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి.. నగదు నజరానాలు ఇచ్చే బాధ్యత నాది. కేవలం చదువుకుంటేనే బతుకులు మారుతాయి. చదువుకుంటేనే మన తలరాతలు మారుతాయి. సాంకేతిక నైపుణ్యం ఉంటేనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. అవకాశాలను అందిపుచ్చుకోవాలి. అవకాశాల కోసం పోటీ పడాలి. ఒకప్పుడు కంప్యూటర్ సైన్స్ చదువుకుంటే అమెరికాలో ఉద్యోగం వచ్చేది. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. సాంకేతిక విప్లవం వచ్చింది. ఏఐ వల్ల ఇంజనీరింగ్, గ్రాడ్యుయేషన్, ఐటీ నిపుణుల ఉద్యోగాలు కూడా పోయే ప్రమాదం తలెత్తింది. ఏ విధంగా ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవాలో మనం ఆలోచన చేయాల్సిన అవసరముంది. కులాల మధ్య అంతరాలను తగ్గించడానికి అన్ని వర్గాలు ఒకే చోట కలిసిమెలిసి జీవించడమనే లక్ష్యంతో రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ విధానం ద్వారా విప్లవాత్మకమైన మార్పులు చేస్తున్నాం" అని చెప్పారు.

## నేను కాంగ్రెస్ నాయకులను విమర్శించలేదు

### - కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

- కాంగ్రెస్ పార్టీలో బయటి నుంచి వచ్చిన వారి పెత్తనం ఎక్కువయిందన్న రాజగోపాల్ రెడ్డి
- రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలతో పార్టీలో రేగిన దుమారం
- తాను పార్టీ నేతలను విమర్శించలేదన్న మునుగోడు ఎమ్మెల్యే



**నేటి శుభోదయ, యాదాద్రి భువనగిరి :** కాంగ్రెస్ పార్టీలో బయట నుంచి వచ్చిన వారి పెత్తనం ఎక్కువైందంటూ తాను చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో రాజకీయ చర్చ నడుస్తున్న వేళ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తాను ఎక్కడా కాంగ్రెస్ పార్టీ నాయకులను కానీ, పార్టీని కానీ విమర్శించలేదని... విమర్శించబోనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని... భవిష్యత్తులో రాష్ట్ర అభివృద్ధి కూడా ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోనే తాను కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతానని స్పష్టం చేశారు.

## 'రెడ్ లైన్' దాటితే వరల్డ్ మ్యాప్‌లోనే ఉండరు..

### పాకిస్థాన్‌కు భారత నేతల తీవ్ర హెచ్చరిక

**మొదటిపేజీ తరువాయి..** గట్టిగా బదులిచ్చారు. పాకిస్థాన్ తన గడ్డపై నుంచి ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టేంత వరకు సింధు జలాల ఒప్పందం నిలిపివేతలోనే ఉంటుందని భారత్ ఎప్పటినుంచో స్పష్టం చేస్తోంది. ఈ విషయంపై ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడిన కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్, "భారత్ తన జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగానే పనిచేస్తుంది. అసలు పాకిస్థాన్ స్థాయి ఎంత? ప్రపంచంలో ఏ శక్తి ఉన్నా సరే.. మేము మా ప్రయోజనాల కోసమే పనిచేస్తాం, వాటిని దృఢంగా కాపాడుకుంటాం" అని తేల్చిచెప్పారు. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ఆర్.పి. సింగ్ పాకిస్థాన్‌ను విమర్శిస్తూ, "గతేడాది జరిగిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ పరిస్థితి ఏమైందో షెహబాజ్ షరీఫ్ మరిచిపోయి ఉండొచ్చు. వారి ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, విమానాశ్రయాలు ఎలా ధ్వంసమయ్యాయో గుర్తు చేసుకోవాలి. ఇప్పుడు ఎలాంటి దుస్సాహసానికి ప్రయత్నించినా, పాకిస్థాన్ ప్రపంచ పటం నుంచే శాశ్వతంగా కనుమరుగవుతుంది" అని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. కాంగ్రెస్ ఎంపీ తారిఖ్ అన్వర్ కూడా ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "భారత్ ఈ ఒప్పందాన్ని నిలిపివేయడానికి బలమైన కారణం ఉంది. పాకిస్థాన్ వైపు నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ఇటీవల కశ్మీర్‌లో అమాయకుల ప్రాణాలను బలిగొన్న దాడుల నేపథ్యంలో, పాకిస్థాన్‌తో సంబంధాలు కొనసాగించడం భారత్‌కు చాలా కష్టం" అని ఆయన వివరించారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ మాట్లాడుతూ, "'ఆపరేషన్ సిందూర్'లో మన భారత సైన్యం వారికి ఎరుపు, పసుపు, నీలం.. అన్ని రకాల లైన్లను ఎలా చూపించిందో మీరు చూసే ఉంటారు. కాబట్టి, పాకిస్థాన్ చెప్పేది భారత్ సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు. వారు చేసే ప్రతి పనికి వెయ్యి రెట్ల బలంతో గట్టి సమాధానం చెప్పే సామర్థ్యం భారత్‌కు ఉంది. ఈ విషయంలో యావత్ దేశం భారత ప్రభుత్వానికి, భారత సైన్యానికి అండగా నిలుస్తుంది" అని ఐఏఎన్ఎస్‌కు తెలిపారు.

## గణేష్ నవరాత్రులు, నిమజ్జనోత్సవాలు శాంతి యుతంగా నిర్వహించుకోవాలి

### - రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి




**రాజేంద్రనగర్, ఆగస్టు 13, నేటి శుభోదయ :** పాతనగరంలోని చాంద్రాయణ గుట్ట, బహదూర్ పుర నియోజకవర్గాలలో సెప్టెంబర్ 14న ప్రారంభమయ్యే వినాయక చవితి, గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బుద్వేల్ లో గల రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలపై సన్నాహక సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 14 నుంచి 11 రోజుల పాటు నిర్వహించనున్న నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించాలన్నారు. ఉత్సవాల సందర్భంగా కావలసిన అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులకు సూచించారు. రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం లాంటి పనులు సక్రమంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఫలకనుమ ఫ్లై ఓవర్ కు ఇరువైపుల ఏర్పాటు చేసిన ఆర్చ్ లను తొలగించాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరడం జరిగిందని, వాటిని తొలగించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలన్నారు, ప్రతీ వీధిలో వీధి దీపాలు వెలిగేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ నరేందర్ గౌడ్, డిప్యూటీ కమిషనర్ లు పాపయ్య, సరిత, సురేందర్ లతో పాటు పాత నగర బీజేపీ నాయకులు కౌడి మహేందర్, జె నవీన్ యాదవ్, నంద కిషోర్, ప్రభాకర్ రావు, ప్రవీణ్ యాదవ్, శ్రీనివాస్, పొన్న శ్రీనివాస్, అడికె సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, ఆగస్టు 14, నేటి శుభోదయ :** హయత్‌నగర్‌లోని శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులతో హయత్‌నగర్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.అలాగే ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.

## నాగోల్లో సినీనటి 'వితికషేరు' సందడి

### - జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సినీనటి వితికా షేరు, రాజేందర్ రెడ్డి




**నాగోల్, ఆగస్టు 14, నేటి శుభోదయ :**
ప్రముఖ సినీనటి, బిగ్ బాస్ ఫేం వితిక షేరు శుక్రవారం నాగోల్ బండ్లగూడలో సం దడి చేశారు. సఖి బజార్ ఆధ్వర్యంలో 14, 15వ తేదీల్లో రెండు రోజుల పాటు నాగోల్లోని పీఎంఆర్ గార్డెన్స్లో నిర్వహించిన సీజన్-25వ ఎగ్జిబిషన్ను నిర్వాహకురాలు శ్రీగిరి తరుణి వెంకటమాధవరెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వితిక షేరు ప్రారంభించారు. ఎగ్జిబిషన్ లో భాగంగా మహిళల కోసం ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆమె సందర్శించారు. ఈ సందర్భం గా వితిక షేరు మాట్లాడుతూ.. మహిళల అభిరుచికి అనుగుణం గా ఏర్పాటు చేసే ఎగ్జిబిషన్లకు ప్రజల నుంచి ఎంతో ఆదరణ లభిస్తోందన్నారు.రెండురోజుల పాటు జరిగే ఈ ఎగ్జిబిషన్లో మహిళలకు సంబంధించిన చీరలు, ఆభరణాలు, కాస్మోటిక్స్, ఫ్యాషన్ డిజైనింగ్ దుస్తులు. ఇంటి సామగ్రి, ఆహారపు పదార్థాలు వంటివి ఏర్పాటు చేశామని, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు శ్రీగిరి వెం కటమాధవరెడ్డి తెలిపారు.మొదటిరోజు మూడు వేలకు పైగా మంది విచ్చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పోచంపల్లి రాజేందర్రెడ్డి(పీఎంఆర్ రాజు), తూర్పు సుమతిరెడ్డి, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో ఘనంగా 'తిరంగా' ర్యాలీ

### – తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**బి.యన్ రెడ్డి నగర్, ఆగస్టు 14, నేటి శుభోదయ :** దేశవ్యాప్తంగా సాగుతున్న 'తిరంగా' క్యాంపెయిన్‌లో భాగంగా జాతీయ భావాన్ని చాటేలా భారీ తిరంగా ర్యాలీ ఈ రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం జగన్మాత సేవలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త శ్రీ మోళ్ళురి నవీన్ శర్మ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ర్యాలీలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి గారు మరియు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా లచ్చి రెడ్డి మాట్లాడుతూ,ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని కోరారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మన బాధ్యతని, ఇలాంటి కార్యక్రమాలు యువతలో జాతీయ భావాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సభ్యులు రవీందర్ రెడ్డి, శర్మ, మధుసూదన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసరావు, నరేష్ యాదవ్, మల్లయ్య, రాజేందర్ రెడ్డి, మరియు తదితరులు ఉన్నారు.

## జోనల్ కమిషనర్ వికాస్ మహతో తో కలిసి నాగోల్ డివిజన్ పరిధిలోని మధురా నగర్లో పర్యటించిన ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**నాగోల్, ఆగస్టు 14, నేటి శుభోదయ :** ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈరోజు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో గారితో కలిసి నాగోల్ డివిజన్ పరిధిలోని మధురానగర్ నందు పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. పక్క కాలనీలు అయిన ఇంద్రప్రస్తకాలని, ధనలక్ష్మి నగర్ కాలనీ తదితర చుట్టుపక్కల కాలనీలో నుంచి వచ్చే వరదనీరు మరియు డ్రైనేజీ నీరు ఇట్టి మధుర నగర్ దగ్గర ఆగిపోవడం జరుగుతుంది.దీనివల్ల చిన్నపాటి వర్షానికి మోకాళ్ళ లోతు నీళ్లు కాలనీ నందు చేరడం జరుగుతుంది.గతంలో మధురానగర్ కాలనీ అపార్ట్మెంట్ దగ్గర వరదనీరు పోవడానికి చిన్న ఔట్ లేట్ ఏర్పాటు చేయడం జరిగింది.ఇప్పుడు అది సరిపోవడం లేదని తెలిపారు.దానిలో భాగంగా అట్టి అవుట్ లేట్ స్థానంలో పెద్ద అవుట్ లేట్ నిర్మిస్తే రాబోయే రోజుల్లో వరద నీరు సాఫీగా పోతుంది అని సుధీర్ రెడ్డి తెలిపారు. దానికి స్పందించిన జోనల్ కమిషనర్ తప్పకుండా పెద్ద అవుట్ లెట్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు.దానికి కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ బారసా నాయకులు అనంతుల రాజిరెడ్డి,డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం మేయర్ పీఠంపై భార్యాభర్తల వ్యూహం

- ఒకే డివిజన్‌లో భర్త, మరో డివిజన్‌లో భార్య
- మేయర్ రేసులో కొత్త సమీకరణాలు




**ఖమ్మం, ఆగస్టు 14, నేటి శుభోదయ :** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కు ఎన్నికల గడువు సమీపిస్తున్న నేపథ్యంలో మేయర్ పదవి మహిళకు రిజర్వ్ కావడంతో ఖమ్మం నగర పాలక సంస్థ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు తెరపైకి రానున్నాయి. గతంలో కార్పొరేటర్లుగా పోటీ చేసి గెలిచిన పలువురు పురుష నేతలు ఈసారి మేయర్ పదవి మహిళకు కేటాయించడంతో తమ కుటుంబ సభ్యులను, ముఖ్యంగా భార్యలను కూడా ఎన్నికల బరిలోకి దింపేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో ఇప్పుడు పెద్ద హాట్ టాపిక్ గా నిలుస్తుంది. తాము ఒక డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా పోటీ చేస్తే తమ భార్యలను మరో డివిజన్ నుంచి పోటీ చేయించి ఇద్దరూ గెలుపొందేలా వ్యూహం అమలు చేయాలని కొందరు నేతలు భావిస్తున్నట్లు సమాచారం. అనంతరం మేయర్ పదవికి అవసరమైన రాజకీయ బలం, పార్టీ అధిష్ఠానం నిర్ణయం, కార్పొరేటర్ల మద్దతు వంటి అంశాలను అనుకూలంగా మలుచుకునేందుకు ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఖమ్మం నగర రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం నాగండ్ల దీపక్ చౌదరి, మిక్కిలినేని నరేందర్, చావా నారాయణరావు, మందడపు మనోహర్, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, పాలేపు వెంకటరమణ, తోట రామారావు, ఆర్ జేసి కృష్ణ మాత్రం తన కూతురు ని, తదితర నేతలు తమతో పాటు భార్యలు లేదా కుటుంబ సభ్యులను కూడా వేర్వేరు డివిజన్ల నుంచి బరిలోకి దింపే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో కొందరు ఇప్పటికే తమకు అనుకూలమైన డివిజన్లపై దృష్టి సారించినట్లు, మరికొందరు భార్యలను ఏ డివిజన్ నుంచి పోటీ చేయించాలనే అంశంపై అనుచరులతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

**- మేయర్ పీఠమే లక్ష్యంగా పావులు కదుపుతున్న నేతలు**

మహిళకు మేయర్ పదవి రిజర్వ్ కావడంతో సాధారణంగా పురుష నేతలకు ఉన్న ప్రత్యక్ష అవకాశం లేకుండా పోయింది. దీంతో రాజకీయంగా తమ కుటుంబం నుంచే మహిళా అభ్యర్థిని ముందుకు తీసుకురావడం ద్వారా మేయర్ పీఠాన్ని అందుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న చర్చ మొదలైంది. అయితే భార్య గెలుపొందడం మాత్రమే మేయర్ పదవికి హామీ కాదని, ఎన్నికల ఫలితాలు, పార్టీ అధిష్ఠానం నిర్ణయం, కార్పొరేటర్ల సంఖ్య, రాజకీయ సమీకరణాలు కీలకంగా మారనున్నాయి. దీంతో ఇప్పటి నుంచే ఒక్కో డివిజన్‌లో బలమైన అభ్యర్థుల కోసం నేతలు లెక్కలు వేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

**- డివిజన్ల ఎంపికపైనే ఉత్కంఠ**

భర్త ఒక డివిజన్ నుంచి, భార్య మరో డివిజన్ నుంచి పోటీ చేయించే ఆలోచన అమలైతే ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో కుటుంబ రాజకీయాలకు మరింత ప్రాధాన్యం లభించే అవకాశం ఉంది. అయితే ఒకే కుటుంబం నుంచి ఇద్దరు పోటీ చేయడం వల్ల ఓట్ల చీలిక, స్థానిక అసంతృప్తి, పార్టీ అంతర్గత పోటీ వంటి పరిణామాలు కూడా ఎదురయ్యే అవకాశం లేకపోలేదు. మొత్తంగా మేయర్ పదవి మహిళకు రిజర్వ్ కావడం ఖమ్మం నగర రాజకీయాల్లో కొత్త ఎత్తుగడలకు తెరలేపింది. భార్యను గెలిపించి మేయర్ పీఠానికి చేరువ కావాలనే వ్యూహం ఎంతవరకు ఫలిస్తుంది, ఏ కుటుంబానికి రాజకీయ అదృష్టం కలిసొస్తుంది అన్నది రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో ఆసక్తికర అంశంగా మారనుంది.

## ఘనంగా హర్ ఘర్ తిరంగా పాదయాత్ర ..

### మియాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, రంగారెడ్డి డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబర్ గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో..




**శేరిలింగంపల్లి, ఆగస్టు 14, నేటి శుభోదయ :** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు మియాపూర్ డివిజన్‌లో భారీ పాదయాత్ర నిర్వహించడం జరిగింది మియాపూర్ డివిజన్ పరిధిలో ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ప్రభాకర్ యాదవ్ , భాస్కర్ రెడ్డి , వసంత్ కుమార్ యాదవ్, ఆర్ నాగేశ్వర్ గౌడ్, కే మనోహర్, కే రాఘవేంద్ర రావు, రాజశేఖర్, జిల్లా నాయకులు అనిల్ గౌడ్, విజేందర్ సింగ్, కుమారస్వామి, రత్నకుమార్, శేర్లింగంపల్లి సీనియర్ నాయకులు ఆకుల మహేష్ ముదిరాజ్, కోటేశ్వరరావు, రాజేష్ గౌడ్, శ్రీను, రాము కార్యకర్తలు, యువ నాయకులు మరియు దేశభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు.దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ జాతీయ జెండా గౌరవాన్ని ప్రతి ఇంటికి చేర్చుదాం దేశభక్తిని ప్రతి హృదయంలో నింపుదాం అని తెలిపారు.

శుభోదయ
శనివారం | హైదరాబాద్
15 - 08 - 2026
www.netisubhodaya.com


## ఘనంగా ప్రముఖ వ్యాపార వేత్త రక్తపు నరసింహా గౌడ్ జన్మదిన వేడుకలు..



**శేరిలింగంపల్లి, ఆగస్టు 14, నేటి శుభోదయ :** హౌస్ అఫ్ స్పిరిట్ గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత రక్తపు నరసింహా గౌడ్ జన్మదిన వేడుకలు కొండాపూర్ లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కనకమామిడి నరేందర్ గౌడ్ హాజరై నరసింహా గౌడ్ ను పూలమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గం ప్రముఖులు అశోక్ గౌడ్ ,దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్, బాలింగ్ యాదగిరి గౌడ్, ఉప్పల ఏకాంత్ గౌడ్ ,రక్తపు కృష్ణ గౌడ్, విక్రమ్ గౌడ్ ,సందీప్ గౌడ్ , పవన్ ముదిరాజ్, నరేష్ రాజ్, జే.పీ.రాజు లక్ష్మీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, రవి గౌడ్, రాము గౌడ్, వేణుగోపాల్ గౌడ్,సాయి గౌడ్, వెంకటేష్ శ్రీకాంత్, మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొని జన్మదిన వేడుకల సందర్భంగా ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## వెంచర్ గ్రీన్ పార్క్,ప్రైవేట్ ప్లాట్ ఆక్రమణ



**ఖమ్మం, ఆగస్టు 14, నేటి శుభోదయ :** ఖమ్మం అర్బన్ మండల పరిధి లో గల మల్లెమడుగు రెవెన్యూ గ్రామం 272/అ,274/అ సర్వే నెంబర్లతో 30 ఏళ్ల క్రితం వేసిన ఓ వెంచర్ లో గ్రీన్ పార్క్ కు కేటాయించిన స్థలాన్ని కొందరు ఆక్రమణ దారులు కబ్జా చేసి అక్రమంగా ఇళ్ళు నిర్మించుకున్నారు. అదే వెంచర్ లో 25 సంవత్సరాల క్రితం చట్ట బద్దంగా కొనుగోలు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్న కొందరి ప్లాట్లను సైతం ఆక్రమించి చట్ట విరుద్ధంగా,అనుమతులు లేకుండా ప్రైవేట్ సీసీ రోడ్లు,డ్రైనేజీలు నిర్మించుకున్నారు. ఇదేంటని ప్రశ్నించిన ప్లాట్ ఓనర్ పై భౌతిక దాడులకు పాల్పడుతున్నారు. 2003 లో కొనుగోలు చేసి 2003 లోనే రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్లాట్లను సైతం కబ్జారాయుళ్ళు వదిలిపెట్టలేదు.అక్రమంగా ఇళ్ళు నిర్మించుకున్న సదరు వ్యక్తి తనపలుకుబడి ఉపయోగించి తయారు చేసిన నకిలీడాక్యుమెంట్ లో సైతం ఉత్తరం దిశలో ప్లాట్ నెంబర్ 12 అని ఉండటం కొసమెరుపు.కబ్జా చేయడం కోసం 12 వ నెంబర్ ప్లాట్ లో ప్రభుత్వం వేయాల్సిన సీసీ రోడ్డు ను సొంత నిధులతో వేసుకున్నారంటే కబ్జారాయిల్లు ఎంతటి ఘనులో చెప్పవచ్చు.సమస్య పరిష్కరించమని స్థానిక కార్పొరేటర్ ను వేడుకొనగా 10 లక్షలు డిమాండ్ చేశారు.10 లక్షలు ఇవ్వలేక దిక్కు తోచని స్థితిలో మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశాము.అసలు ఆ వెంచర్ కు సంబంధించిన ఒరిజినల్ మ్యాప్ బయటకు తీసి, రీ సర్వే చేసి ఎన్ని ప్లాట్లు ఉన్నాయో,ఎంత స్థలం గ్రీన్ పార్క్ కు కేటాయించారు?,ఇపుడు ఆ గ్రీన్ పార్క్ ఎవరి ఆధీనంలో ఉన్నది ?ఎవరు కబ్జా చేశారు?ఎవరు అక్రమ ఇళ్ళు నిర్మించారు?లేదా ఆ గ్రీన్ పార్క్ స్థలం ఎటు మాయం అయిందో తేల్చాలని డిమాండ్ చేశారు.మా సొంత ప్లాట్ లో అక్రమంగా వేసిన సీసీ రోడ్ ను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ..
### - మార్మోగిన దేశభక్తి నినాదాలు



**ఏన్కూర్, ఆగస్టు 14, నేటి శుభోదయ :** దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏన్కూరు మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తిరంగా ర్యాలీ వైభవంగా సాగింది. స్థానిక ప్రధాన రహదారుల గుండా సాగిన ఈ ర్యాలీలో విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు చేతుల్లో జాతీయ జెండాలు చేతబట్టి దేశభక్తి నినాదాలు చేయడంతో మండల కేంద్రం మువ్వన్నెల శోభతో మార్మోగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అమరవీరుల త్యాగఫలమే నేటి స్వేచ్ఛా భారత్ అని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా యువతలో దేశభక్తి భావనలను మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో స్థానిక నాయకులు కొవ్వూరి నాగేశ్వరరావు, నంబూరి నాగేశ్వరరావు, యాస చంద్రరావు, కట్టా సాగర్ బాబు, మోడేబోయిన కృష్ణ, గుగులోత్ ప్రవీణ్, కంభంపాటి రంగారావులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సర్పంచులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరంగా ర్యాలీతో గుండె నిండా దేశభక్తి

- దేశం కోసం ప్రాణాలర్పించిన వారి చరిత్ర చదవండి
- అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ
- ఇందూరులో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం..




**నిజామాబాద్, ఆగస్టు 14, నేటి శుభోదయ :** తిరంగా ర్యాలీతో అందరి గుండె నిండా దేశభక్తి ఉప్పొంగిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు. బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఆర్ఆర్ చౌరస్తా నుంచి గాంధీ చౌక్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఒకప్పుడు కేవలం స్వాతంత్ర దినోత్సవం రిపబ్లిక్ డే రోజున మాత్రమే జాతీయ జెండాలను ఆవిష్కరించే వారన్నారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు 2022లో ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు.దీంతో ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడుతుందన్నారు.ఇలాంటి కార్యక్ర మం వల్ల దేశభక్తి పెంపొందడమే కాకుండా స్వాతంత్ర సమరయోధుల చరిత్ర తెలిసే అవకాశం ఉంటుందన్నారు.ప్రధానంగా కులం మతం ప్రాంతం అనే భేదాలు లేకుండా భారతీయుల ఐక్యత కోసం రూపొందించిన కార్యక్రమం అన్నారు.యువతలో జాతీయ భావాన్ని పెంపొందించడం దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యాన్ని పెంచడం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. తిరంగా ర్యాలీ అంటే చేతిలో జెండా పట్టుకొని నడవడం మాత్రమే కాదని ప్రతి ఒక్కరి హృదయంలో దేశభక్తిని మన ఆలోచనలలో జాతీయతను చేతల్లో దేశ నిర్మాణాన్ని నింపుకోవడం అన్నారు. ఇప్పటి యువత స్వాతంత్ర సమరయోధుల పాఠాలు చదవాలని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి తెలిపారు. చిన్న వయసులో ప్రాణాలర్పించిన భగత్ సింగ్,ఉద్దం సింగ్,చంద్ర శేఖర్ ఆజాద్,అబ్దుల్ కలాం తదితరుల చరిత్రను తెలుసుకోవాలన్నారు.దేశానికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడిన ఊరుకునేది లేదన్నారు. మతాల మధ్య చిచ్చు పెడితే వదిలేది లేదన్నారు. మువ్వన్నెల జెండా ముద్దాడాలంటే అదృష్టం ఉండాలని,దేశం సురక్షితంగా ఉంటుందంటే కారణం వారి త్యాగ ఫలితమే అన్నారు. తిరంగా ర్యాలీ ఆద్యంతం హుషారుగా కొనసాగింది.కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి,రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి,కార్పొరేటర్లు,సీనియర్ నాయకులు, జిల్లా పదాధికారులు, మండ ల అధ్యక్షులు, స్వచ్ఛంద సంస్థల ప్రదినిధులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్పల్లి అంబేద్కర్ కాలనీలో డెంగ్యూ కేసు నమోదు
### - పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి - ఎంపీఓ శ్రీధర్

**నిజామాబాద్, ఆగస్టు 14, నేటి శుభోదయ :** ధర్పల్లి మండల పరిధిలోని అంబేద్కర్ కాలనీలో శుక్రవారం ఒక వ్యక్తికి డెంగ్యూ పాజిటివ్‌గా నమోదైనట్లు మండల పరిషత్ అధికారి (ఎంపీఓ) శ్రీధర్ తెలిపారు. విషయం తెలిసిన వెంటనే ఆయన ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్, ఏఎన్ఎంలు, మరియు గ్రామ కార్యదర్శి రాకేష్‌లతో కలిసి బాధిత కుటుంబాన్ని స్వయంగా సందర్శించారు.బాధితుడి ఆరోగ్యం గురించి, వ్యాధి సోకిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంటి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా



గ్రామీణులకు డెంగ్యూ వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీఓ శ్రీధర్ మాట్లాడుతూ... ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పాత్రలు, పాత టైర్లు, రోళ్లు, కూలర్లలో నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారానే దోమల వృద్ధిని అరికట్టి డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చని అన్నారు. ఎవరికైనా తీవ్రమైన జ్వరం, వంటి నొప్పులు ఉంటే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని, స్వయం వైద్యం చేసుకోవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గడ్డమీద తండా ప్రాథమిక, అంగన్వాడీ బడులకు స్పీకర్ల పంపిణీ
### - విద్యార్థులకు బహుమతులు అందజేసిన విడిసి కమిటీ

**నిజామాబాద్, ఆగస్టు 14, నేటి శుభోదయ :** సిరికొండ మండలం పరిధిలోని గడ్డమీద తండా ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రంతో పాటు వంటిప తండా ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలకు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బహుమతు లుగా లోడ్ స్పీకర్, ప్రైజ్‌లను అందజేశారు. బడుల్లో డిజిటల్, సాంస్కృతిక, బోధనా కార్యక్రమాలను ప్రోత్సహించే దిశగా వీడీసీ ఈ సత్కార్యానికి శ్రీకారం చుట్టింది. పాఠశా లల్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు, అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్పీకర్లను అందజేసిన వీడీసీ కమిటీ ప్రతినిధులకు, సభ్యులకు ఉపాధ్యాయులు మరియు గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న వారు సర్పంచ్: రామ్ సింగ్ఉప సర్పంచ్: రవిమెట్టుమరి తండా సర్పంచ్: తిరుపతి గిరిజన జన సమితి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు: బాలకిషన్ నాయక్గడ్డమీద తండా నాయక్: బాలరాజ్ఉపాధ్యాయులు నీలోఫర్, యశోద వీడీసీ సభ్యులు & గ్రామ నాయకులు మైపాల్,



లక్ష్మణ్, కారోబారి గంగాధర్, వినోద్, మోహన్, గణపతి మరియు ఇతర గ్రామ ప్రముఖులు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల వసతులు కల్పించేందుకు VDC మరియు ప్రజా ప్రతినిధులు ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు.

## అన్ని పెన్షన్ల దరఖాస్తు తో పాటు వృద్ధాప్య పెన్షన్ కు అవకాశం కల్పించాలి
### - బి ఆర్ ఎస్ ముదిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శన, ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన, అనంతరం వినతి పత్రం అందజేత

**ఖమ్మం, ఆగస్టు 14, నేటి శుభోదయ :** రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్ల మంజూరి కొరకు ఏడు రకాల పించన్ల దరఖాస్తు తో పాటు వృద్ధాప్య పెన్షన్ కు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ముదిగొండ బస్టాండ్ సెంటర్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రదర్శన, అనంతరం ధర్నా నిర్వహించారు. వృద్ధాప్యంతో పాటు మిగతా పెన్షన్లకు కూడా ఇచ్చే దానికంటే రెట్టింపు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలని కార్యకర్తల నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం తరపున జూనియర్ అసిస్టెంట్ సుహన కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల తాసిల్దారు రవికుమార్ కూడా హాజరై ఒంటరి మహిళ దరఖాస్తు చేసుకునే క్రమంలో విధివిధానాలు వివరించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, రైతు సమన్వయ సమితి మాజీ కోఆర్డినేటర్ పోట్ల వెంకటప్రసాద్, మాజీ మండల అధ్యక్ష, కార్యదర్శులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, గడ్డం వెంకట్ గౌడ్, సీనియర్ నాయకులు బంకా మల్లయ్య, మండల సమన్వయ కమిటీ సభ్యులు బత్తుల వెంకట్రావు నాయకత్వం వహించగా ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు పచ్చ సీతారామయ్య, పడిశాల భద్రయ్య, కనగాల వెంకటేశ్వర్లు, ఏలూరి రమేష్, మరికంటి లాలయ్య, ఆనందరావు, రాజు, మాలోజి గోవిందు, ఎండి



ఖాసీం, బాబు, వడ్డెల్లి కిరణ్, తాటికొండ ఉపేందర్, సామినేని నాగేశ్వరరావు, షేక్ ఖాజా, పొనుకుల కోటేష్ యాదవ్, కోటి అనంత రాములు, బంక విజయ్, బివెంకటేష్, పయ్యావుల వెంకటేశ్వరరావు, కొత్తపల్లి పద్మ, నాగార్జున, చెరుకుపల్లి బిక్షం, మల్లేపల్లి శంకర్, బొడ్డు రాజీవ్, ఎం సంజీవరెడ్డి తదితర కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మండల కమిటీ తరపున ధన్యవాదాలు ఈ సందర్భంగా కమిటీ తెలిపింది.

# అభివృద్ధి కి బ్రాండ్ అంబాసిడర్ తుమ్మల : తిలక్

## ● సమగ్రాభివృద్ధి సంక్షేమమే మంత్రి తుమ్మల ధ్యేయం : కన్నం



**ఖమ్మం, కొత్తగూడెం, ఆగస్టు 14, నేటి శుభోదయ :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , ఖమ్మం త్రీటౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ తెలిపారు. ఖమ్మం నగరాభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించారన్నారు. ఖమ్మం నగరం జూబ్లీ క్లబ్ లో ఖమ్మం త్రీ టౌన్ ఏరియా కాంగ్రెస్ నాయకులతో మీడియా సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశంలో పలువురు నేతలతో కలిసి మాట్లాడిన తిలక్ ఖమ్మం త్రీ టౌన్ ఏరియా అభివృద్ధిపై సంక్షేమ పథకాలపై పూర్తి వివరాలను మీడియాకు తెలియజేశారు. ఖమ్మం నియోజవర్గంలో ఇప్పటివరకు కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను 1177 లబ్ధిదారులకు గాను 1,78,36,532 రూపాయలను, అత్యవసర ఆరోగ్య పరిస్థితులలో అందించే ఎల్ఓసిలను 213 మందికి గాను 4,71,30,000 రూపాయలను, సి ఎం ఆర్ఎఫ్ చెక్కులు 2365 మందికి గాను 7,27,90,000 రూపాయలను కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించడం జరిగింది. రూ.249 కోట్లతో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ, ఖానాపురం ఊరచెరువు నుంచి ధంసలాపురం చెరువు వరకు 8.5 కి.మీ ట్రంక్ పైప్‌లైన్, ధంసలాపురంలో 44 ఎంఎల్‌డీ ఎస్టిపి, పుట్టకోటలో 9.5 ఎంఎల్‌డీ ఎస్ టిపి నిర్మాణం జరుగుతున్న విషయం తెలిసినదే అని అన్నారు.అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కి రూ.200 కోట్లు మంజూరు, వర్షపు నీరు, మురుగునీరు వేరుగా ప్రవహించే స్టార్మ్ వాటర్ డ్రెయిన్లు కూడా చేపట్టారని తెలిపారు.మున్నేరు ఫ్లడ్ ప్రొటెక్షన్ కోసం రూ.700 కోట్లతో మున్నేరుకు ఇరువైపులా కాంక్రీట్ వాల్స్, రూ.220 కోట్లతో ఫ్లడ్ వాటర్ మళ్లింపు డ్రైనేజ్ నిర్మాణములు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఖమ్మంను ట్రాఫిక్ ఫ్రీ సిటీ గా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.మున్నేరుపై నిజాం కాలం నాటి కాల్వ ఒడ్డు బ్రిడ్జి వద్ద రూ.180 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణం ఖమ్మం నగరానికి ఐకానిక్‌గా మారుతుందని తిలక్ చెప్పారు. ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు ప్రతిపాదన, విజయవాడ–జగదల్‌పూర్ హైవేలో మార్పులు, పొన్నెకల్–ఇల్లెందు క్రాస్ కు రూ.120 కోట్లు, కోదాడ–ఖమ్మం 32 కి.మీ రోడ్డు, ఖమ్మం–కొరివి 37 కి.మీ రోడ్డు విలీన గ్రామాల్లో సి సి రోడ్లు, డ్రెయిన్ల కోసం ఇప్పటికే రూ.200 కోట్ల పనులు, మరో రూ.150 కోట్లు ప్రతిపాదన ఉందన్నారు. రూ.150 కోట్లతో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఆధునికీకరణ. రాష్ట్రంలోనే మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దుతున్నారన్నారు. చారిత్రక ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు రూ.15 కోట్లతో రోప్ వే నిర్మాణం, రాత్రి లైటింగ్, పచ్చదనం ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు.వెలుగుమట్ల అర్బన్ పార్క్ 500 ఎకరాల్లో ఈకో పార్క్‌గా అభివృద్ధి చేశారని చెప్పారు. శిల్పారామం ఏర్పాటుకు కృషి జరుగుతుందన్నారు.అమృత్ నిధులతో రూ.220 కోట్లు తీసుకొచ్చి తాగునీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కరిస్తున్నారని తెలిపారు. రఘునాథపాలెం మండలం సాగు తాగు నీటి కోసం సాగర్ కెనాల్‌పై లిఫ్ట్ ద్వారా మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ చేపట్టారని తెలిపారు.ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి తుమ్మల ఇటీవల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారని తిలక్ తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు, జిల్లా కోర్టు నిర్మాణం, ఖమ్మం శివార్లలో ఆలయాల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తిలక్ తెలిపారు. ఈ పాత్రికేయ సమావేశంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, త్రీ టౌన్ ప్రాంత తాజా మాజీ కార్పొరేటర్లు కొప్పర సరిత ఉపేందర్,రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, గజ్జల లక్ష్మి వెంకన్న, దొన్వాన్ సరస్వతి రవి, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు తూములూరి లక్ష్మీనరసింహారావు, కలిమెల భద్రయ్య, భోజడ్ల సత్యనారాయణ, యాసబోయిన శ్రీశైలం అదే విధంగా డిసిసి ఖమ్మం నగర కార్యవర్గ సభ్యులు పత్తికొండ శ్రీనివాసులు, గెల్లా కృష్ణవేణి, బాలిని శ్రీనివాస్, దేవర వెంకన్న, ఎస్ కే జాకీర్, గుడ్ల శ్రీనివాసరావు, తోళ్ల కుటుంబరావు, ఓబీసీ సెల్ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి

## - తల్లిదండ్రులు డిమాండ్

**ఖమ్మం, ఆగస్టు 14, నేటి శుభోదయ :** శ్రీ చైతన్య స్కూల్ – 2 ఒడ్డుగూడెం ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు సంబందించిన యాజమాన్యం కు ఫిర్యాదు చేశారు. పిల్లలతో, వారి తల్లిదండ్రులతో అసభ్యకరంగా మాట్లాడటం స్టాఫ్ ను, పేరెంట్స్ ను అసభ్యకరంగా దుర్భాషాలాడటం ఫీజులు కూడా యాజమాన్యం కి తెలవకుండా కూడా అధికంగా వసూల్ చేయడం, స్కూల్ లో వున్న వాటర్ క్యాన్ లు కూడా వాచ్మెమెన్ తో ఇంటికి మొయించడం, లేదంటే వాచ్మెన్ ని ఉద్యోగం నుండి తొలిగిస్తా అని బెదిరించడం జరిగింది అని తెలిపారు. ఇష్టానురీతంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్ రాణి ప్రవర్తన ఉందని తెలిపారు. లంచ్ బాక్స్ కూడా బయట పెట్టి వెళ్ళాలి, పేరెంట్స్ కి అనుమతి లేదు అంటూ స్వంత స్కూల్ ఆయాలు, టీచర్లు పేరెంట్స్ కూడా ఆవేదన వ్యక్తం చేస్తు వివరించారు. ప్రిన్సిపాల్ రాణి ను వెంటనే విధుల నుండి తొలగిచాలని, లేదంటే యాజమాన్యం పట్టించుకుపోతే స్కూల్ ఎదుట టెంట్ వేసి ధర్నా చేస్తామన్ని తెలిపారు.

# స్పార్క్ సదస్సుకు ఇరువురు విద్యార్థులు



**ఖమ్మం, ఆగస్టు 14, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ విభాగం శుక్రవారం హైదరాబాద్ లో నిర్వహించిన స్టూడెంట్ ప్రోగ్రాం ఫర్ అవేర్నెస్ అండ్ రెస్పాన్సిబుల్ సైబర్ స్పేస్ (స్పార్క్) క్లబ్ నుండి రాష్ట్ర స్థాయి సదస్సు కు ఎస్ ఆర్ బి జిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రసన్నకుమార్ బి.ఏ తృతీయ,నరహరి బి.ఏ ద్వితీయ విద్యార్థులు ప్రతినిధులుగా హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా ఒక ప్రకటనలో తెలిపారు .సురక్షాకాతిరంగా–సైబర్ నేర రహిత స్వేచ్ఛ తెలంగాణ కోసం విద్యార్థులు తమ సహ విద్యార్థులకు, గ్రామీణ ప్రాంతాల్లో వివిధ కళారూపాల ద్వారా అవగాహన చైతన్యాన్ని కల్పిస్తారని పేర్కొన్నారు.ఈక్లబ్ తరుపున ఇరువురు విద్యార్థులు పాల్గొన్నారు.ఈసందర్భంగా రాష్ట్ర డీజీపీ డా.సీ.వి.ఆనంద్, ప్రముఖ చలనచిత్ర కథానాయకుడు నాగార్జున హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ నుండి సీవి సజ్జనార్ లోనుండి జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను స్వీకరించారని వెల్లడించారు. స్పార్క్ క్లబ్ కోఆర్డినేటర్ గా వ్యవహరించిన డా.పిచ్చయ్య కు విద్యార్థులకుఅభినందనలు తెలిపారు.

# మహిళా రిజర్వేషన్లను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

## - బిఆర్ఎస్ సీనియర్ నేత మచ్చర్ల భూషణ్ రెడ్డి ధ్వజం

**నిజామాబాద్, ఆగస్టు 14, నేటి శుభోదయ :** ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో మహిళా ప్రజాప్రతినిధులకు దక్కాల్సిన గౌరవం దక్కడం లేదని, మహిళా రిజర్వేషన్లు కేవలం నామమాత్రంగా మారి భర్తల పెత్తనమే కొనసాగుతోందని భారత రాష్ట్ర సమితి (BRS) సిరికొండ మండల సీనియర్ నాయకులు మచ్చర్ల భూషణ్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.శుక్రవారం ఆయన సిరికొండ లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై, మహిళా రిజర్వేషన్ల దుర్వినియోగంపై మండిపడ్డారు.

**సర్పంచ్ మహిళ.. పెత్తనం భర్తది**

మహిళలకు రిజర్వేషన్ల ద్వారా పదవులు లభించి, సర్పంచులుగా గెలిచినా ప్రతి ఊరిలో వారి భర్తలే పెత్తనం చెలాయిస్తున్నారని విమర్శించారు. సర్పంచ్ స్థానంలో భర్తలే సర్వాధికారులుగా వ్యవహరిస్తుంటే, అసలు మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వడం వెనుక ఉన్న ఉద్దేశమే దెబ్బతింటోందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు, అధికారిక మీటింగ్లలో మహిళా సర్పంచుల స్థానంలో వారి భర్తలు హాజరవుతున్నారని తెలిపారు. అంతటితో ఆగకుండా ప్రభుత్వ అధికారులు సైతం నిబంధనలకు విరుద్ధంగా ఆ భర్తలకు ప్రత్యేక స్థానాలు కేటాయించి కూర్చోబెట్టడం సరైన పద్ధతి కాదని ఆక్షేపించారు. ప్రభుత్వ అధికారులు కనీసం 15 ఆగస్టు స్వతంత్ర దినోత్సవం రోజైన మహిళల కు స్వతంత్రాన్ని ఇవ్వండి వారి గౌరవాన్ని కాపాడాలని కోరుతున్నాను గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ గారు మహిళలకు ప్రాధాన్యతనిస్తూ అత్యధిక రిజర్వేషన్లు కేటాయించి, వారిని నిజమైన ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దారని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వ్యవస్థను పూర్తిగా తుంగలో తొక్కిందని ఆరోపించారు."మహిళా సర్పంచులకు వారి భర్తలు వెన్నుదన్నుగా, సపోర్టుగా ఉంటే అభ్యంతరం లేదు. కానీ ప్రతి విషయంలో భర్తలనే 'సర్పంచులు'గా



సంబోధిస్తూ, పాలన సాగించడం రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధం. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న ఈ నాటకాలను ప్రజలంతా గమనిస్తున్నారు. మహిళా ప్రజాప్రతినిధులకు స్వయంప్రతిపత్తి కల్పించి, వారి హక్కులను కాపాడాలని, ప్రభుత్వ సమావేశాలలో భర్తల జోక్యాన్ని వెంటనే అరికట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# శ్రావణ మాసపు తొలి శుక్రవారం, సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి



**ఖమ్మం, ఆగస్టు 14, నేటి శుభోదయ :** భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో, శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా శ్రీ సత్యసాయి సేవా ట్రస్టు మహిళా విభాగం ఆధ్వర్యంలో వైరా వేదపాఠశాలలో నిర్వహించిన సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్నారు. వర్షాభావంతో రైతన్నలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని భగవంతుడిని ప్రార్థిస్తూ గోపూజతో పాటు 108 బిందెల జలంతో ప్రత్యేక జలాభిషేకం నిర్వహించారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా ట్రస్టు రాష్ట్ర అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్, జిల్లా అధ్యక్షులు నరసింహారావు, వైరా కన్వీనర్ కుమార్, కోఆర్డినేటర్ భాస్కర్‌రావు, యూత్ కోఆర్డినేటర్ నరేష్, మహిళా కోఆర్డినేటర్ హనుమాయమ్మ, కాపా మురళీకృష్ణ, 15వ వార్డు కౌన్సిలర్ శైలజ, మాచెర్ల నాగభూషణం తో పాటు సత్యసాయి సేవా ట్రస్టు సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎన్‌సీడీ, ఏఆర్‌టీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

## రోగులకు నాణ్యమైన వైద్య సేవలు, నిరంతర చికిత్స అందించడమే లక్ష్యం : డీఎంహెచ్ఓ డాక్టర్ డి. రామారావు

**ఖమ్మం, ఆగస్టు 14, నేటి శుభోదయ :** ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని నాన్–కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్ సిడి) క్లినిక్, యాంటీ రెట్రోవైరల్ థెరపీ (ఏఆర్ టి) కేంద్రాలను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి. రామారావు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో రోగులకు అందుతున్న వైద్య సేవలు, చికిత్సా విధానం, మందుల లభ్యత, రికార్డుల నిర్వహణపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఎన్‌సీడీ క్లినిక్ పరిశీలన,ఎన్‌సీడీ క్లినిక్‌లో అధిక రక్తపోటు (బిపి), మధుమేహం, క్యాన్సర్, ఇతర దీర్ఘకాలిక జీవనశైలి వ్యాధుల నిర్ధారణ, చికిత్స మరియు ఫాలో–అప్ సేవలను డీఎంహెచ్ఓ పరిశీలించారు. రోగులకు అవసరమైన మందుల లభ్యత, ఉచితంగా పంపిణీ చేస్తున్న మందుల వివరాలు, అలాగే ఫాలో–అప్ రిజిస్టర్లను తనిఖీ చేశారు.ఏఆర్‌టీ కేంద్రం సమీక్షించి,ఏఆర్‌టీ కేంద్రాన్ని సందర్శించిన డీఎంహెచ్ఓ, హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తులకు అందుతున్న వైద్య, ఇతర సహాయక సేవలపై సమీక్ష నిర్వహించారు. రోగుల నమోదు ప్రక్రియ, వైరల్ లోడ్ పరీక్షలు, నిరంతర కౌన్సెలింగ్, చికిత్సకు కట్టుబడి మందులు క్రమం తప్పకుండా తీసుకునే విధానం, అలాగే అవసరమైన మందుల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి డీఎంహెచ్ఓ ఆదేశాలు, చికిత్స పొందుతున్న రోగులకు మందుల కొరత లేదా చికిత్సలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని డీఎంహెచ్ఓ సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో వైద్యులు, సిబ్బంది ఆప్యాయంగా మాట్లాడుతూ వారికి అవసరమైన మానసిక ధైర్యాన్ని కల్పించాలని సూచించారు. రోగులకు సంబంధించిన పరీక్షల వివరాలు, ఫాలో–అప్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో పక్కాగా నమోదు చేయాలని తెలిపారు. చికిత్స మధ్యలో నిలిపివేసిన లేదా ఫాలో–అప్‌కు హాజరుకాని, రోగులను గుర్తించి, వారిని తిరిగి చికిత్స పరిధి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదే



శించారు.రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, వారు నిరంతరంగా చికిత్స పొందేలా పర్యవేక్షించడం, మందుల లభ్యతను నిర్ధారించడం, సేవల్లో ఎలాంటి అంతరాయం లేకుండా చూడటం తమ ప్రధాన లక్ష్యమని డీఎంహెచ్ఓ డా. డి. రామారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఎన్‌సీడీ విభాగానికి చెందిన నర్సింగ్ ఆఫీసర్లు రేవతి, రాణి, ఏఆర్‌టీ విభాగ అధిపతి డా. మోహన్ రావు, వైద్యాధికారులు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి బ్యాచ్‌తో ఎస్సై, కానిస్టేబుళ్ల దోస్తాన్

## - గంజాయి బ్యాచ్ ఇంటిపై రైడ్ చేసిన ఈగల్ టీం పోలీసులపై కుక్కలను వదిలి, స్క్రూడ్రైవర్‌తో దాడి



**హైదరాబాద్, ఆగస్టు 14, నేటి శుభోదయ :** హైదరాబాద్ – బాలానగర్‌లోని వినాయక్‌నగర్ శ్మశానవాటిక సమీపంలో ఓ ఇంట్లో ఉంటూ 2022 నుంచి గంజాయి సప్లై చేస్తున్న ఏపీ – పాడేరుకు చెందిన దుర్గాప్రసాద్, కమలాకర్, కిరణ్ అనే ముగ్గురు అన్నదమ్ములు,ఏపీ–ఒడిశా సరిహద్దుల నుంచి గంజాయి తెచ్చి చిన్న చిన్న పొట్లాలుగా మార్చి వాట్సాప్ ద్వారా విక్రయం,బుధవారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో అన్నదమ్ములు వారి ఇంటికి వచ్చినట్లు గుర్తించి చుట్టుముట్టిన ఈగల్ టీం పోలీసులు,దీంతో పోలీసుల మీదకు కుక్కను ఉసిగొల్పి, స్క్రూడ్రైవర్‌తో పొడిచి దాడి చేసిన అన్నదమ్ములు,ఈ నిందితులను పట్టుకొని విచారించగా వీరితో బాలానగర్ పీఎస్‌కు చెందిన పోలీసులు కూడా చెట్టాపట్టాలు వేసుకొని తిరిగినట్లు గుర్తింపు.ఈగల్ టీం దాడి చేసే కంటే కొన్ని గంటల ముందే నిందితుల ఇంటికి పోలీసులు వచ్చి పార్టీ చేసుకున్నట్లు, మంగళవారం జరిగిన పార్టీలో ఎస్సై, కానిస్టేబుల్ పాల్గొన్నట్లు గుర్తింపు.సదరు ఎస్సై రెండు రోజుల క్రితమే బాలానగర్ పీఎస్ నుంచి బదిలీఎస్సై, కానిస్టేబుళ్ల ప్రైవేట్ పార్టీలకు మద్యం,క్యాటరింగ్ సరఫరా చేసే నిందితులు,దీంతో నిందితులతో కుమ్మక్కై తనిఖీలకు ఎవరొచ్చినా ముందే సమాచారం ఇచ్చే పోలీసులుఅలాగే నిందితుల ఫోన్లు చెక్ చేసి 203 మంది గంజాయి కొన్నట్లు గుర్తించి.. అందులో వంద మందిని పరీక్షించగా, 72 మందికి పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు.

# ఘట్కేసర్ లో ఘనంగా విద్యాకిరణ్ హైస్కూల్ విద్యార్థుల హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**ఘట్కేసర్, ఆగస్టు 14, నేటి శుభోదయ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ శివారెడ్డిగూడ లోని విద్యాకిరణ్ హైస్కూల్ కు చెందిన NCC విద్యార్థులు హర్ ఘర్ తిరంగా సైకిల్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఘట్కేసర్ శివారెడ్డిగూడ లోని విద్యాకిరణ్ హైస్కూల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు వంద మంది NCC విద్యార్థుల సైకిల్ ర్యాలీని స్కూల్ కరస్పాండెంట్ రమేష్ , డైరెక్టర్ పుష్పలత , ప్రిన్సిపాల్ సత్యనారాయణ లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా తమ విద్యాకిరణ్ స్కూల్ NCC 2(T) బెటాలియన్ క్యాడెట్లతో సైకిల్ ర్యాలీ నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. హర్ ఘర్ తిరంగా – హర్ దిల్ తిరంగా అనే నినాదంతో తమ పిల్లలు చేసిన సైకిల్ ర్యాలీ విజయవంతంగా కొనసాగి ప్రజల్లో దేశభక్తి, జాతీయ జెండాపై గౌరవాన్ని పెంపొందించిందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల అసోసియేట్ NCC ఆఫీసర్ ఎన్. దుర్గా ప్రసాద్,పాఠశాల ఇంచార్జ్ నవీన్ కుమార్ , సిబ్బంది వంశీకృష్ణ, వినోద్, మధు, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# విధ్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 14, నేటి శుభోదయ :** ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలో నైతిక విలువలతో కూడిన విధ్యాభివృద్ధికి విద్యార్థులు కృషి చేయాలని, విద్యను ఆయుధంగా మార్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని శ్రీదత్త ఇంజనీరింగ్ విద్యాసంస్థల చైర్మన్ జీ.పాండురంగారెడ్డి కోరారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని శేరిగూడ శ్రీదత్త ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు విద్యా ప్రస్తానానికి సన్నద్ధం చేయడం కళాశాల విద్య విదానాలు, నిబంధనలు, మౌలిక సదుపాయలు భవిష్యత్తు అవకాశాలపై అవగాహన కల్పించడం కోసం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఒరియెంటేషన్ డే కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీదత్త విద్యాసంస్థల చైర్మెన్ జి.పాండురంగారెడ్డి మాట్లాడుతు.ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణలు, సమస్య పరిష్కార నైపుణ్యాలు నైతిక విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి రాణిస్తే, ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. విధ్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నామని చెప్పారు.తల్లిదండ్రుల సహకారం ఉన్నప్పుడే పిల్లలు లక్ష్య సాధన దిశగా ముందుకెళ్తారని తెలిపారు. సమయాన్ని వృధాగా చేయకుండా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ సమవేశానికి ముఖ్య అతిథిగా స్ట్రింగ్ మేటా వర్సా ఇండియా సీఈఓ డాక్టర్ రాఘవేంద్ర ప్రణేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు తరగతి విద్యాతో పాటు పరిశోధన ప్రాజెక్టులు, ఇంటర్న్షిప్, నూతన ఆవిష్కరణలు పరిశ్రమలతో అనుసందానే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని తెలిపారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కష్టపడి చదివితే ఉద్యోగ, అవకాశాలు కల్పించే బాధ్యత తనదేనన్నారు. విశిష్ట అతిథిగా సీడబ్ల్యూ, షూట్ ఇండియా సీఈఓ, ఫౌండర్ అజిత్ అనంత్ మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ విద్యా అనేది కేవలం ఒక డిగ్రీ సాధించడం మాత్రమే కాదని, జ్ఞానం, నైపుణ్యం సృజనాత్మకత క్రమశిక్షణ నాయకత్వ లక్షణలు పెంపొందించుకునే గొప్ప ప్రయాణం అన్నారు. నేడు మీ జీవితంలో ఒక కొత్త ఆధ్యాయానికి ప్రారంభం అని వివరించారు. శ్రీదత్త విధ్యాసంస్థల వైస్ చైర్మెన్ డాక్టర్ విభవ రెడ్డి మాట్లాడుతూ.. మొదటి సంవత్సరం నుంచే మీ లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని ప్రతిరోజు కొత్త విషయాలను నేర్చుకొవడానికి ప్రయత్నించాలని సూచించారు. తరగతి గదిలో విద్యతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్, కొడింగ్ క్లాసులు, టెక్నాలజి అనుసందాన స్కిల్స్, పరిశోదనపై ప్రత్యేక దృష్టి సారించాలని వివరించారు. శ్రీదత్త విద్యాసంస్థల చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ దేవేంద్ర విక్రమ్ రెడ్డి మాట్లాడుతు.. ప్రస్తుత పోటి ప్రపంచంలో కేవలం మంచి మార్కులు సాధించడం సరిపోదని, సమస్యలు పరిష్కరించే సామర్థ్యం టీమ్ వర్క్, టైమ్ మేనేజ్ మెంట్, నాయకత్వ లక్షణాలు నైతిక విలువలు ఎంతో అవసరం అన్నారు. మీ తల్లిదండ్రులు మీపై ఎన్నో అశలు పెట్టుకున్నారని, వాటిని నిజం చేయాలని సూచించారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకొవడంతో పాటు మీ అధ్యాపకులు అందించే మార్గదర్మకత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాలలో లభించే ప్రతి అవకాశాన్ని భవిష్యత్తులో అభివృద్ధికి ఉపయోగపడుతుందని వివరించారు. శ్రీదత్త విద్యాసంస్థల డీన్ డాక్టర్ వెంకట అచ్యుత్ రావు మాట్లాడుతు.విద్యార్థులు భవిష్యత్ కార్యాచరణ ఎలా రూపొందించుకోవాలో అకడమిక్ క్యాలెండర్, క్రెడిటి విధానం, హాజరు నిబందనలు, పరీక్ష విధానం ల్యాభారేటరీలు ప్లేస్మెంట్ అవకాశాలు క్లబ్ అక్టివిటిస్ విద్యార్థి కార్యాకలపాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల కోసం వివిధ అవగహన కార్యక్రమాలు సంస్కృతిక ప్రదర్శనలు పరిచయ కార్యక్రమాలను నిర్వహించారు.కొత్త విద్య సంవత్సరాన్ని ఉత్సహంగా ప్రారంభించిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం శుభాకాంక్షలు తెలియజేశారు. విధ్యార్థులు నిర్వహించిన సాంస్కృత కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్ తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వైజయంతి, శ్రీదత్త ఇంజనీరింగ్ కళాశాల డీన్ డాక్టర్ వెంకటప్రసాద్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఉమామహేశ్వర రావు,డాక్టర్ సెంథిల్ కుమార్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు,విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారం అందించాలి

- తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, ఓరుగంటి ఆనంద్.
- హార పదార్థాలను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సభ్యులు
- ఆహారభద్రత చట్టం ప్రకారం మెనూ బోర్డు ఏర్పాటు చేసి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం పెట్టాలి



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 14, నేటి శుభోదయ :** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో తెలంగాణ పబ్లిక్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పెట్టే ఫుడ్ కు సంబంధించిన ఆహార పదార్థాలను కిచెన్ లో వంటచేసే సామాగ్రిని డైనింగ్ హాల్ ను పరిశీలించిన,తెలంగాణ రాష్ట్రం ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, ఫుడ్ కమిషన్ సభ్యులు ఓరిగంటి ఆనంద్,శారద,భారతి ఈసందర్భంగా ఫుడ్ కమిషన్ చై ర్మన్ గోలి.శ్రీనివాస్ రెడ్డి కమిటీ సభ్యుడు ఓరిగంటి ఆనంద్ కలిసి మాట్లాడుతూ,తెలంగాణ పబ్లిక్ పాఠశాలలు 2,500 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు.వారికి సంబంధించిన ఆహారం పెట్టే విషయంలో ఆహార భద్రత చట్టంలో ఉన్న మెనూ ప్రకారం,విద్యార్థులకు టిఫిన్ ,భోజనం పెట్టడం లేదు అన్నారు.ప్రతిరోజు విద్యార్థులకు ఉదయం పూట టిఫిన్ పెట్టాలి కానీ,రైస్ తో చేసిన ఆహారం పెడుతున్నారని కమిటీ సభ్యులు ఆగ్రహంవ్యక్తం చేశారు.తెలంగాణ పబ్లిక్ పాఠశాల విద్యార్థులకు వండి పెట్టే ఆహార పదార్థాలు నాణ్యతగా ఉన్నాయి.కానీ మెనూ ప్రకారం పెట్టడం లేదు అని అన్నారు.విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగాలి అంటే మెనూ ప్రకారం, ఆహారం అందిస్తేనే ఆరోగ్యంగా ఉంటారు అన్నారు.ఇప్పటికైనా తెలంగాణ పబ్లిక్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చర్యలు తీసుకొని మెనూ బోర్డు ఏర్పాటు చేసి ప్రతిరోజు విద్యార్థులకు ఎలాంటి ఆహారాన్ని అందిస్తున్నారు.అన్ని విషయాలు క్లుప్తంగా బోర్డులో వ్రాయాలి రికార్డు నమోదు చేయాలి.ప్రతిరోజు ఉదయం ఇడ్లీ సాంబార్ ,దోశ చెక్కి పూరి, కూర్మ ఉప్మా.బోండా,చపాతి,రాగిజావా, లాంటి టిఫిన్స్ పెట్టాలి అన్నారు.విద్యార్థుల ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి ప్రతి నెలకోసారి విద్యార్థులకు వైద్యా పరీక్షలు చేయడానికి వైద్య అధికారిని నియమిం చాలి లేకపోతే 2,500 మంది విద్యార్థులకు అన్యాయం చేసిన వాళ్ళం అవుతాంఅని అన్నారు. విద్యార్థులకు పెట్టే ఆహారం నాణ్యత లేకపోయినా మెనూ ప్రకారం ఆహారం పెట్టకపోయినా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ పబ్లిక్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్ధగోని గిరిధర్ గౌడ్ మాట్లాడుతూ,విద్యార్థుల ఫుడ్ విషయంలో అన్నిరకాల చర్యలు తీసుకుంటాం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తాం అని అన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన ఫుడ్ సెక్యూరిటీ కమిషన్ చైర్మన్ సభ్యులు,అంగన్వాడి కేంద్రాలలో సమస్యలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శోభాకుమార్,ఉపసర్పంచ్ నూకంరాజు ముదిరాజ్ ,మంచాల మండలం తహసిల్దార్ వెంకట ప్రసాద్ రావు,ఆరుట్ల గ్రామపంచాయతీ కార్యదర్శి చిలుకల వెంకటేష్ ,జిపిఓ సువాసిని ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు ఉపాధ్యాయులు పాపిరెడ్డి గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు లాలగారి మన్నెమ్మ గ్రామస్తులు,వైయ స్సార్ మాధగోని జంగయ్యగౌడ్, ప్రజాగలం దామెర భూపాల్, లాలగారి జంగయ్య,పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో జనసేన ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం

## - భారీ బైక్ ర్యాలీతో తరలిరావాలని నాయకుల పిలుపు...



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 14, నేటి శుభోదయ :** భద్రాచలం నియోజకవర్గంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా శనివారం ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు అల్లాడి వెంకటేశ్వరరావు, బండి రాంప్రసాద్ తెలిపారు. ఈ మేరకు భద్రాచలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. స్థానిక కేకే ఫంక్షన్ హాల్‌లో ఈ సమావేశం జరగనున్నట్లు తెలిపారు. సమావేశానికి ముందు పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపేలా భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

**బ్రిడ్జి సెంటర్ నుంచి ర్యాలీ**

భద్రాచలం బ్రిడ్జి సెంటర్ నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా కేకే ఫంక్షన్ హాల్ వరకు కొనసాగుతుందని నాయకులు తెలిపారు.

**భవిష్యత్ కార్యాచరణపై చర్చ**

నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై పోరాటం, పార్టీ నిర్మాణం, భవిష్యత్ రాజకీయ కార్యాచరణతో పాటు పలు కీలక అంశాలపై సమావేశంలో చర్చించి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన జనసేన చేపట్టనున్న సేవా, రాజకీయ కార్యక్రమాలకు ఈ సమావేశం నాంది కానుందని పేర్కొన్నారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. పార్టీని నియోజకవర్గంలో మరింత బలోపేతం చేసేందుకు సమావేశం దోహదపడుతుందని తెలిపారు.నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, జనసేనాని అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి బైక్ ర్యాలీ, అనంతరం జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, క్రియాశీల కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేర నియంత్రణలో రాజీ ఉండదు, పెండింగ్ కేసులు, సైబర్ నేరాల దర్యాప్తు, మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత

## - నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**ఖమ్మం, ఆగస్టు 14, నేటి శుభోదయ :** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయం నుంచి వర్చువల్‌గా నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులతో జిల్లాలోని నేర పరిస్థితులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతిపై సమీక్షించారు.ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడేలా చేసి బాధితులకు న్యాయం అందించాలని ఎస్పీ సూచించారు. కేసుల దర్యాప్తులో జాప్యం, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, బాధ్యతారహితంగా వ్యవహరించే అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, భరోసా కేంద్రం, షీ–టీమ్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి హాట్‌స్పాట్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సైబర్ నేరాలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించాలని, సైబర్ మోసాలపై ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి బాధితులకు అండగా నిలవాలని, కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. సిసిటిఎన్ఎస్ 2.0లో పెండింగ్ వివరాలను సకాలంలో నమోదు చేయడంతో పాటు నాట్ గ్రిడ్ వినియోగాన్ని పెంచాలని తెలిపారు.రౌడీ షీట్లు, మిస్సింగ్ కేసులు, పోక్సో, ఎస్సీ/ఎస్టీ, మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. సీసీటీవీ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసి కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.డయల్–100కు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు సహాయం అందించాలని, పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్‌పై నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ వర్చువల్ సమావేశంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్‌తో పాటు జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు - నాగారం వినోద్ కుమార్



**వికారాబాద్, ఆగస్టు 14, నేటి శుభోదయ :** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నాగారం వినోద్ కుమార్ వికారాబాద్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాల స్ఫూర్తితో దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో కృషి చేయాలని ఆకాంక్షించారు. దేశ సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు

# తిరంగాతో దేశభక్తి చాటిన విద్యార్థులు




**శామీర్‌పేట, ఆగస్టు 14, నేటి శుభోదయ :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా జగద్గిరిగుట్ట కు చెందిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం శామీరప◌ేటలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలను చేతబూనిన విద్యార్థినులు దేశభక్తి నినాదాలతో ర్యాలీగా సాగుతూ ప్రజల్లో జాతీయ ఐక్యత, దేశభక్తి, త్రివర్ణ పతాకం పట్ల గౌరవ భావాన్ని పెంపొందించారు.'హర్ ఘర్ తిరంగా.. హర్ దిల్ తిరంగా', 'వందే మాతరం', 'భారత్ మాతాకీ జై' అంటూ విద్యార్థినులు నినాదాలు చేస్తూ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. దేశ సమగ్రత, ఐక్యత, అభివృద్ధికి ప్రతి పౌరుడు తనవంతు బాధ్యతగా వ్యవహరించాలని సందేశమిచ్చారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.వి. స్రవంతి, అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ యం. గీత మాట్లాడుతూ.. 'హర్ ఘర్ తిరంగా' వంటి కార్యక్రమాలు యువతలో దేశభక్తితోపాటు సామాజిక బాధ్యత, పౌర చైతన్యాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు చురుగ్గా పాల్గొని జాతీయ భావాన్ని చాటడం అభినందనీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా.కె. అనిత, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# నేడు అట్టహాసంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

## క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా పాలనాధికారి



**నిజామాబాద్ , ఆగస్టు 14, నేటి శుభోదయ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది.నిజామాబాద్ నగరంలోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో ఈ నెల 15న (శనివారం) మధ్యాహ్నం రెండు గంటలకు లబ్దిదారులకు ముఖ్య అతిథిగా విచ్చేయనున్న ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నారు.ఈ నేపథ్యంలో కలెక్టర్ భవేష్ మిశ్రా శుక్రవారం జిల్లా అధికారులతో కలిసి భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ ను సందర్శించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు పరిశీలించారు.జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు,రేషన్ కార్డులు కలిగి ఉన్న లబ్దిదారులు,రేషన్ డీలర్లు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.పేద కుటుంబాల ప్రయోజనాలతో ముడిపడి ఉన్న ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పార్కింగ్ వసతి ఉండాలని,వేదిక,సీటింగ్ అరేంజ్ మెంట్,సౌండ్ సిస్టం,ఎల్.ఈ.డీ స్క్రీన్లు తదితర ఏర్పాట్లను పక్కాగా సరిచూసుకోవాలని అన్నారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వి.భుజంగరావు,జిల్లా రెవెన్యూ అధికారి బి.గీత,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,ఆర్డీఓ రాజేంద్ర కుమార్,ట్రైనీ ఆర్డీఓ సందీప్,డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి,డీఆర్డీఓ సాయన్న,సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# నిర్దవెల్లిలో నూతన విద్యుత్ లైన్ పనులకు శ్రీకారం



**కేశంపేట, ఆగస్టు 14, నేటి శుభోదయ :** కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో శుక్రవారం 2, 3వ వార్డుల ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలకు పరిష్కారం లభించనుంది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో, గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ ప్రత్యేక చొరవతో శుక్రవారం నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు పనులను ప్రారంభించారు.చాలా కాలంగా 2, 3వ వార్డుల్లో లోఓల్టేజీ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్లలో విద్యుత్ ఉపకరణాలు సక్రమంగా పనిచేయకపోవడంతో పాటు, విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు పూర్తయితే విద్యుత్ సరఫరా మెరుగుపడి, లోఓల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామ ప్రజల సమస్యలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లి, నూతన విద్యుత్ లైన్ మంజూరుకు కృషి చేసిన సర్పంచ్ భాస్కర్ గౌడ్‌కు వార్డు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమస్య పరిష్కారానికి సహకరించిన ఎమ్మెల్యేకు కూడా ధన్యవాదాలు తెలిపారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ భాస్కర్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు చెన్నయ్య, రిజ్వాన బేగం మోహిజ్, నాయకులు మల్లయ్య, ముత్యాలు, ఉమాపతి, లైన్‌మెన్ లక్ష్మయ్య, నరసింహ, యాదయ్య, లింగారెడ్డి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నిరాధార ఫిర్యాదులు, తప్పుడు ప్రచారాన్ని ఉపేక్షించం.. - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

## - లోకాయుక్తలో తప్పుడు ఫిర్యాదు చేసిన వ్యక్తికి రూ.10 వేల జరిమానా

**మంథని / పెద్దపల్లి, ఆగస్టు 14, నేటి శుభోదయ :** ప్రభుత్వ అధికారులు, సిబ్బందిపై నిరాధార ఆరోపణలు చేస్తూ తప్పుడు ప్రచారం చేసే వారిని ఉపేక్షించబోమని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హెచ్చరించారు. వాస్తవాధారాలు లేకుండా అధికారులను అప్రతిష్ఠపాలు చేసేలా ఫిర్యాదులు చేయడం, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం సరికాదన్నారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌కు చెందిన బొబ్బిలి సత్యనారాయణ రాఘవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి సరైన అనుమతులు లేవంటూ 2023 జనవరి 2న లోకాయుక్తకు ఫిర్యాదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఫిర్యాదుపై సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టి, అవసరమైన వివరాలతో నివేదికను లోకాయుక్తకు సమర్పించారని పేర్కొన్నారు. నివేదికను పరిశీలించిన లోకాయుక్త.. ఫిర్యాదు నిరాధారమైనదిగా,



వేధింపులకు ఉద్దేశించినదిగా పేర్కొంటూ 2025 డిసెంబర్ 22న దానిని కొట్టివేసిందని తెలిపారు.తప్పుడు ఫిర్యాదు ద్వారా లోకాయుక్త సంస్థతో పాటు ప్రభుత్వ అధికారుల విలువైన సమయాన్ని వృథా చేసినందుకు తెలంగాణ లోకాయుక్త చట్టంలోని సెక్షన్ 13-A కింద బొబ్బిలి సత్యనారాయణకు రూ.10 వేల జరిమానా విధించినట్లు కలెక్టర్ వెల్లడించారు. లోకాయుక్త ఆదేశాల మేరకు ఆ మొత్తాన్ని రెవెన్యూ రికవరీ చట్టం కింద వసూలు చేసి ముఖ్యమంత్రి సహాయనిధిలో జమ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రజా సమస్యలపై వాస్తవాధారాలతో చేసే ఫిర్యాదులను ప్రభుత్వం స్వాగతిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అయితే వ్యక్తిగత ప్రయోజనాల కోసం లేదా అధికారులను అప్రతిష్ఠపాలు చేయాలనే ఉద్దేశంతో నిరాధార ఆరోపణలు చేయడం, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం సహించేది లేదన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా తప్పుడు వార్తలు, ఆరోపణలు ప్రచారం చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కోయ శ్రీహర్ష హెచ్చరించారు.

# యా మోటార్స్, యన్.వి.హెచ్ ఇండియాకు 73 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక




**ఖమ్మం, ఆగస్టు 14, నేటి శుభోదయ :** ఎస్బిఐటి కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరంతర శిక్షణ , ప్లేస్‌మెంట్ కార్యక్రమాల ఫలితంగా తమ విద్యార్థులు ప్రముఖ వాహనరంగ పరిశ్రమలైన కియా మోటార్స్ , యన్.వి.హెచ్ ఇండియా సంస్థలలో గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీ గా ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శుక్రవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో ఈ.సి.ఈ., ఈ.ఈ.ఈ. విభాగాలకు చెందిన 73 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యం, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నిర్వహించిన శిక్షణ ఈ విజయానికి ప్రధాన కారణమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. కళాశాల వైస్-ఛైర్మన్ కె. శ్రీచైతన్య మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను అందించడమే తమ లక్ష్యమని, ప్రముఖ సంస్థల్లో విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ సంస్థల్లో విద్యార్థులకు అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్‌కుమర్ తెలిపారు. కియా మోటార్స్ ,యన్.వి.హెచ్ ఇండియా సంస్థలలో గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీలుగా ఎంపికైన విద్యార్థులకు వార్షిక ఆధాయంగా 2.50 లక్షలు అందుకుంటారని తెలిపారు. ఎంపిక ప్రక్రియలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ అభినందించారు. ఈ కార్యక్రమంలో క్వెస్‌కార్ప్ సీనియర్ హెచ్.ఆర్. యన్. రాజు, హెచ్.ఆర్. యస్.కె. నుస్రత్ జహా తో పాటు కళాశాలఅకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఏ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. డాక్టర్ యన్. సవిత, డాక్టర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# నేర నియంత్రణలో రాజీ ఉండదు, పెండింగ్ కేసులు, సైబర్ నేరాల దర్యాప్తు, మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత

### - నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




**ఖమ్మం, ఆగస్టు 14, నేటి శుభోదయ :** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయం నుంచి వర్చువల్‌గా నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులతో జిల్లాలోని నేర పరిస్థితులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతిపై సమీక్షించారు.ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడేలా చేసి బాధితులకు న్యాయం అందించాలని ఎస్పీ సూచించారు. కేసుల దర్యాప్తులో జాప్యం, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, బాధ్యతారహితంగా వ్యవహరించే అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, భరోసా కేంద్రం, షీ–టీమ్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి హాట్‌స్పాట్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సైబర్ నేరాలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించాలని, సైబర్ మోసాలపై ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి బాధితులకు అండగా నిలవాలని, కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. సిసిటిఎన్ఎస్ 2.0లో పెండింగ్ వివరాలను సకాలంలో నమోదు చేయడంతో పాటు నాట్ గ్రిడ్ వినియోగాన్ని పెంచాలని తెలిపారు.రౌడీ షీట్లు, మిస్సింగ్ కేసులు, పోక్సో, ఎస్సీ/ఎస్టీ, మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. సీసీటీవీ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసి కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.డయల్–100కు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు సహాయం అందించాలని, పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్‌పై నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ వర్చువల్ సమావేశంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్‌తో పాటు జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం సభకు సర్వం సిద్ధం

### - సంగారెడ్డిలో ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి, ఆగస్టు 13, నేటి శుభోదయ :** సంగారెడ్డిలో శనివారం జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లు చేస్తున్నట్లు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. సభ ఏర్పాట్లను డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డితో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. సీఎం బహిరంగ సభను లక్ష మంది తో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సభ విజయవంతం కోసం పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామిలతో ప్రతిరోజూ సమీక్షిస్తున్నామని చెప్పారు.సంగారెడ్డి ఐబీ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాజీ ప్రధానమంత్రులు జవహర్‌లాల్ నెహ్రూ, రాజీవ్‌గాంధీల విగ్రహాలను ఆవిష్కరించనున్నారని తెలిపారు. సీఎం సభకు సంగారెడ్డి నియోజకవర్గం నుంచే సుమారు 50 వేల మంది హాజరవుతారని జగ్గారెడ్డి పేర్కొన్నారు.గత ప్రభుత్వం అరకొరగా రేషన్ కార్డులు ఇచ్చిందని విమర్శించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టి రాష్ట్రవ్యాప్తంగా కోటి ఐదు లక్షల మందికి అందించనుందని తెలిపారు. సభకు వర్షం వచ్చినా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జర్మన్ షెడ్లు ఏర్పాటు చేస్తున్నామని జగ్గారెడ్డి వెల్లడించారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్, నాయకులు కిరణ్ గౌడ్, కూన సంతోష్, షఫీ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# జీ.జీ.హెచ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

### - అస్తవ్యస్థ పరిస్థితులు నెలకొని ఉండడం పట్ల అసంతృప్తి

### - తక్షణమే పారిశుధ్య సమస్యను చక్కదిద్దాలని ఆదేశం



**నిజామాబాద్, ఆగస్టు 14, నేటి శుభోదయ :** నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ జిల్లా జనరల్ ఆసుపత్రి (జీ.జీ.హెచ్)ను కలెక్టర్ భవేష్ మిశ్రా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి చుట్టూ తిరుగుతూ పరిసరాలు, ఆవరణను ప్రతి అంగుళం పరిశీలించారు.అడుగడుగున నెలకొని ఉన్న అస్తవ్యస్థ పరిస్థితులను చూసి కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎనిమిది అంతస్తుల భవన సముదాయంతో కూడిన ఈ ఆసుపత్రిలో నిర్వహణ లోపాలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయని అన్నారు. అనేక చోట్ల డ్రైనేజీ పైప్ లైన్ల లీకేజీలు ఉండడం, ఆసుపత్రి ప్రాంగణంలో వ్యర్థ జలాలు నిలిచి ఉండడం, పరిసరాలు దుర్గంధం వెదజల్లుతూ ఉండడాన్ని గమనించిన కలెక్టర్ సం బంధిత అధికారుల పనితీరును ఆక్షేపించారు. ప్రత్యేకించి సానిటేషన్ విభాగం లోపాలను ఎత్తి చూపారు. పరిస్థితి ఇలా ఉంటే చికిత్స కోసం వచ్చే వారు,ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వారు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంటుందని అన్నారు. ఆస్పత్రి లోపలి భాగంతో పాటు, బయట ప్రాంగణంలోనూ ఏ ఒక్క చోట కూడా నీరు నిల్వ ఉండకూడదని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలోని ఆవరణలో ఉన్న ఓపెన్ డ్రైనేజీల మీద పైకప్పు నిర్మించాలని, మురుగు జలాలు నిలిచిపోకుండా వాటిని శుభ్రం చేయించాలన్నారు. పారిశుద్ధ్య వ్యవస్థ ను చక్కదిద్దేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర పరిశీలన జరపాలని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ కు సూచించారు. ఎక్కడ కూడా చెత్తాచెదారం పేరుకుపోకుండా రోజువారీగా వెంటదివెంట తొలగిస్తూ ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని జీ.జీ.హెచ్ అధికారుల ను ఆదేశించారు. ఎక్కడబడితే అక్కడ వృధా నిర్మాణ సామాగ్రి పేరుకుపోయి ఉండడం తో తక్షణమే తొలగింపజేయాలని సూచించారు. ఆసుపత్రి ప్రాంగణం రహదారి అంతా గుంతలమయంగా మారినందున, తక్షణమే మరమ్మతులు చేయించాలని అన్నారు. కుక్కలు, పశువులు ఆసుపత్రి ఆవరణలోకి రాకుండా కట్టడి చర్యలు చేపట్టాలన్నారు. పారిశుధ్య పనుల విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా అనునిత్యం పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వి.భుజంగరావు,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాములు, ఇతర అధికారులు ఉన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామంగా ధర్పల్లి : ఎంపీడీఓ శ్రీధర్ పిలుపు



**నిజామాబాద్, ఆగస్టు 14, నేటి శుభోదయ :** ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో ధర్పల్లి గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని ధర్పల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) శ్రీధర్ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.శుక్రవారం ధర్పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ భూమికి, పర్యావరణానికి ఎంత హానికరమో వివరించారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తుచేశారు. గ్రామంలోని అన్ని రకాల సింగిల్ యూజ్ (ఒక్కసారి మాత్రమే వాడే) ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని నిర్ణయించారు.ప్లాస్టిక్ కవర్ల స్థానంలో బట్ట సంచులు, కాగితపు సంచుల వాడకాన్ని ప్రోత్సహించాలని గ్రామస్థులను కోరారు. ప్లాస్టిక్ రహిత గ్రామాన్ని సాధించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలని అధికారులకు సూచించారు. సుప్రీం కోర్టు ఆదేశాలను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్లాస్టిక్ నిషేధ నిర్ణయాలను ప్రజలకు వివరించాలని, అధికారులు ఈ నియమాలను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఇతర ప్రభుత్వ అధికారులు, గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. గ్రామస్థులందరూ 'ప్లాస్టిక్ రహిత ధర్పల్లి'ని విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని ఎంపీడీఓ శ్రీధర్ ఈ సందర్భంగా కోరారు.

# స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం, ఆగస్టు 14, నేటి శుభోదయ :** ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రత, సౌభ్రాతృత్వాన్ని కాపాడుతూ ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. యువత విద్య, విజ్ఞానం, సాంకేతిక రంగాల్లో రాణించి దేశ ప్రగతిలో కీలక భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. రైతులు, కార్మికులు, యువత దేశానికి వెన్నెముక అని పేర్కొంటూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవిస్తూ సమానత్వం, సామాజిక న్యాయం, శాంతి, సామరస్యంతో ముందుకు సాగితేనే దేశం మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. భారతదేశం ప్రపంచంలో మరింత శక్తివంతమైన, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలని ఆకాంక్షిస్తూ దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# భూభారతి రీసర్వేకు సహకరించాలి



**మేడ్చల్, ఆగస్టు 14, నేటి శుభోదయ :** భూభారతి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న భూముల రీసర్వేకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మేడ్చల్ మండలం కిష్టాపూర్‌లో కొనసాగుతున్న రీసర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు.జిల్లాలోని 11 గ్రామాల్లో రీసర్వే కొనసాగుతోందని తెలిపారు. మేడ్చల్, ఘట్‌కేసర్, కీసర మండలాల్లో మూడేసి గ్రామాలు, మూడుచింతలపల్లి, శామీర్‌పేట్ మండలాల్లో ఒక్కో గ్రామంలో సర్వే నిర్వహిస్తున్నట్లు వివరించారు. రీసర్వే ప్రక్రియకు సంబంధించిన వివరాలను మేడ్చల్ మండల తహసీల్దార్ భూపాల్ అదనపు కలెక్టర్‌కు వివరించారు.

# ప్రభుత్వ ఆసుపత్రి లో జనరల్ సర్జన్ గా డాక్టర్ నికీల్ తేజ

### - మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో నియామకం



**మంథని, ఆగస్టు 14, నేటి శుభోదయ :** మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ ద్వారా నూతన నియామకాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో శుక్రవారం జనరల్ సర్జన్ డాక్టర్ నికీల్ తేజ విధుల్లో చేరారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టీవీ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మంథని పట్టణ, పరిసర మండలల ప్రజలందరూ తరచుగా వచ్చే శస్త్రచికిత్స వ్యాధులు అపెండిసైటిస్, పిత్తాశయంలో రాళ్లు,పిత్తాశయం వాపు,ఇంగ్వినల్ హెర్నియా, గజ్జల్లో హెర్నియా,బొడ్డు హెర్నియా,పొట్ట గోడ, ఇన్సిషనల్ హెర్నియా,పైల్స్, మొలలు,ఫిషర్, మలద్వారం చీలిక,ఫిస్టులా, భగందరం,మలద్వారం చుట్టూ చీము గడ్డ,పైలోనైడల్ సైనస్ హైడ్రోసీల్,రొమ్ములో గడ్డలు,రొమ్ములో చీము గడ్డ,లైపోమా, కొవ్వు గడ్డ,సెబేషియస్ సిస్ట్, చర్మం కింద గడ్డ,శరీరంలో చీము గడ్డలు, అబ్సెస్,డయాబెటిక్ ఫుట్ పుండ్లు,పేగుల అడ్డంకి,పేగుకు రంధ్రం పడటం, పెరిటోనైటిస్ సంబంధించిన శాస్త్ర చికిత్సలను (లాప్రోస్కోపిక్ సర్జరీలను),మన మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఏమైన సమస్యలు ఉన్నచో సూపరిండెంట్ సెల్ నెంబర్ 9885808589 సంప్రదించగలరు.

# ఖమ్మం జిల్లాను పర్యాటకంగా తీర్చిదిద్దాలి

## : ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం, ఆగస్టు 14, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లాలోని సహజసిద్ధమైన నీటి వనరులు, చెరువులు, సరస్సులను పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి, జిల్లాను రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బోనకల్, మధిర మండలాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించి వివిధ పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బోనకల్ మండలంలోని కలకోట పెద్దచెరువు వద్ద పర్యాటక అభివృద్ధికి మంజూరైన పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి ప్రతిపాదనలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మధిర మండలంలోని మడుపల్లి, మధిర ట్యాంక్ బండ్ ప్రాంతాలను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సందర్శించి, అక్కడ జరుగుతున్న పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్, టాయిలెట్ బ్లాక్ తదితర నిర్మాణ పనులను పరిశీలించి, నిర్మాణంలో ఉపయోగిస్తున్న సామగ్రి నాణ్యతను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నాణ్యతలో ఎలాంటి లోపాలు తలెత్తినా సహించేది లేదని స్పష్టం చేశారు.మధిర రివర్‌ఫ్రంట్ అభివృద్ధి పనులను ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా సమగ్రంగా, ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా అభివృద్ధి పనులను రూపొందించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టే ప్రతి పర్యాటక అభివృద్ధి కార్యక్రమం సహజ వనరుల పరిరక్షణకు అనుగుణంగా ఉండాలని అన్నారు. పర్యాటక అభివృద్ధి పేరుతో నీటి వనరులు, పర్యావరణానికి ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లాలో పర్యాటక రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. మధిర ట్యాంక్ బండ్ పర్యాటక అభివృద్ధిలో భాగంగా జి +1 తరహాలో రెండు కాటేజీలు, రిసెప్షన్, కిచెన్–రెస్టారెంట్, విద్యుదీకరణ, టాయిలెట్ బ్లాక్ తదితర సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్మాణ పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.ప్రర్యాటక ప్రాంతాల అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు.అదేవిధంగా కలకోట పెద్దచెరువు బండ్ విస్తరణ, పర్యాటక అభివృద్ధి కోసం జి +1 తరహాలో మూడు కాటేజీలు, రిసెప్షన్, కేఫెటీరియా, పార్కింగ్, విద్యుదీకరణ, టాయిలెట్ బ్లాక్ తదితర సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారు.అభివృద్ధి పనులకు అవసరమైన భూమి అందుబాటులో లేని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఇంజినీరింగ్ పరిష్కారాలను అన్వేషించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే పర్యాటక అభివృద్ధి కార్యక్రమాల కోసం భూసేకరణ చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు.అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పర్యాటక అభివృద్ధి ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేసి అమలు దశకు తీసుకురావాలని ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, భద్రత వంటి మౌలిక సదుపాయాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. జిల్లాలోని సహజసిద్ధమైన నీటి వనరులను పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధికి అనుసంధానం చేస్తూ, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరిగేలా, చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందేలా, స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడే విధంగా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ వెంట జిల్లా టూరిజం అధికారి బి. సుమన్ చక్రవర్తి, మధిర తహసీల్దారు రాంబాబు, బోనకల్ తహసీల్దారు, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

## - మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం, ఆగస్టు 14, నేటి శుభోదయ :** దేశ స్వాతంత్ర్యానికై తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుల స్మృతులకు అంజలి ఘటిస్తూ,ఆగస్టు 15 శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలకు మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాలు, త్యాగాల ఫలితంగా సిద్ధించిన ఈ స్వేచ్ఛా వాయువులను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. దేశం సాధించిన ప్రగతిలోనూ, సమాజ వికాసంలోనూ ఖమ్మం జిల్లావాసుల పాత్ర ఎంతో ప్రశంసనీయమైనదని కొనియాడారు.మనకిష్టమైన స్వేచ్ఛా భారతాన్ని అందించడానికి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి అమరులైన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఖమ్మం నగరం, జిల్లా అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉంటూ, అభివృద్ధి బాటలో పయనించాలని ఆకాంక్షించారు.మన రాజ్యాంగ స్ఫూర్తిని, సమాజంలో శాంతిభద్రతలు మరియు సహోదరభావాన్ని కాపాడుతూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని యువతకు సూచించారు.స్వాతంత్ర్య పోరాటంలో మన ముందటి తరాలు చూపిన పోరాట పటిమ, ఐక్యత నేటి తరానికి మార్గదర్శకం. ఈ శుభదినాన మన మందరం సమైక్యంగా జిల్లా, రాష్ట్ర అభి



వృద్ధికి పునరంకితం అవుదాం." అని పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు.

# ప్రతి ఇంటా పచ్చదనం పెంపొందించాలి

## - అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి

**శామీర్ పేట, ఆగస్టు 14, నేటి శుభోదయ :** పర్యావరణ పరిరక్షణతోపాటు పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి కుటుంబం మొక్కల సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని మొక్కలు నాటే కార్యక్రమానికే పరిమితం చేయకుండా వాటిని సంరక్షించి పెంచినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. లాల్‌గడి మలక్‌పేట్ పరిధిలోని 5, 6, 14, 15, 16 వార్డుల్లో శుక్రవారం నిర్వహించిన వన మహోత్సవం–2026 కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రతి ఇంటికి ఆరు మొక్కల చొప్పున పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి పంపిణీ చేసిన ఆరు మొక్కలను ఇళ్ల ఆవరణలో లేదా అందుబాటులో ఉన్న ఖాళీ ప్రదేశాల్లో నాటి, క్రమం తప్పకుండా నీరు పోస్తూ సంరక్షించాలని సూచించారు. ఒక కుటుంబం ఆరు మొక్కలను పెంచడం ద్వారా మున్సిపాలిటీ పరిధిలో పెద్ద ఎత్తున పచ్చదనం పెంపొందుతుందని తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు మొక్కల పెంపకం ఎంతో అవసరమని పేర్కొన్నారు.వన మహోత్సవంలో ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఇళ్ల పరిసరాల్లో మొక్కలు పెంచడం వల్ల పచ్చదనం పెరగడంతోపాటు పరిసరాలు ఆహ్లాదకరంగా మారుతాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.మున్సిపాలిటీ



పరిధిలో పచ్చదనం విస్తరించేందుకు వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కల పంపిణీ చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు అందించిన ప్రతి మొక్కను సంరక్షించేలా అవగాహన కల్పించడంతోపాటు పచ్చదనం పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని చెప్పారు.కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ కన్‌రెడ్డి మాలతి మాధవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు చేదు వనజ శ్రీనివాస్‌రెడ్డి, కైరా గణేష్, సామల జశ్వంత్‌రెడ్డి, తలారి బాబు, ముద్దం సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ ఏఈఈ సనా షాహీన్, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పంద్రాగస్టు వేడుకకు ముస్తాబైన పోలీస్ పరేడ్ గ్రౌండ్

## - ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, పోలీస్ కమిషనర్



**నిజామాబాద్, ఆగస్టు 14, నేటి శుభోదయ :** జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది.రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి,శనివారం ఉదయం 9.30 గంటలకు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు.ఈ నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్ లో పంద్రాగస్టు వేడుకకు చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ భవేష్ మిశ్రా,పోలీస్ కమిషనర్ సాయి చైతన్య,అదనపు కలెక్టర్ వి.భుజంగరావు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వేదిక,బారికేడింగ్,సీటింగ్ అరేంజ్ మెంట్,పబ్లిక్ అడ్రస్ సిస్టం,సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లు తదితర వాటిని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.ప్రజాప్రతినిధులు,పుర ప్రముఖులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, యువత విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు.ఎగ్జిబిషన్ స్టాల్స్,శకటాల ప్రదర్శన ఆకట్టుకునే రీతిలో ఉండాలని అన్నారు.అన్ని శాఖల జిల్లా అధికారులు,ఉద్యోగులు కలెక్టరేట్ లో జరిగే పంద్రాగస్టు వేడుకలో పాల్గొని,పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకకు సైతం హాజరు కావాలని కలెక్టర్ సూచించారు.ఏర్పాట్లను పరిశీలించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి బి.గీత,నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,ట్రైనీ ఆర్డీఓ సందీప్,జెడ్పీ సీఈఓ సాయాగౌడ్,డీఆర్డీఓ సాయన్న,నిజామాబాద్ ఏసీపీ ప్రకాశ్ తదితరులు ఉన్నారు

# పంచలింగాల్‌లో బీఆర్ఎస్‌లోకి భారీగా యువత చేరికలు







**వికారాబాద్, ఆగస్టు 14, నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా మర్పల్లి: మండలం పంచలింగాల్ గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, నూతన పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ మెతుకు ఆనంద్ గ్రామంలోని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా పంచలింగాల్ గ్రామానికి చెందిన సుమారు 80 మంది యువకులు వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరడంతో గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. యువతతో పార్టీకి మరింత బలం చేకూరిందని నాయకులు పేర్కొన్నారు.పంచలింగాల్‌లో యువత జోష్.. బీఆర్ఎస్ వైపు భారీ అడుగులు!

# వరుస చైన్ స్నాచింగ్‌లకు చెక్!

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 14, నేటి శుభోదయ :**
రాత్రివేళ ఇళ్ల బయట నిద్రించే మహిళలే లక్ష్యంగా వరుస చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ముఠా ఆటకట్టింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు ప్రత్యేక దర్యాప్తుతో ముఠా గుట్టురట్టు చేశారు. ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేసి వారి నుంచి ఆరు బంగారు గొలుసులు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ.26 లక్షలు. మరో నిందితుడు పరారీలో ఉండగా.. అతడిని అంతర్రాష్ట్ర నేరగాడిగా పోలీసులు గుర్తించారు.క్షణాల్లో గొలుసు కట్.. బైక్‌పై పరార్ముఠాకు సున్నం నాగేంద్రబాబు అలియాస్ నాగేంద్ర ప్రధాన సూత్రధారిగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు. రాత్రివేళ ఇళ్ల బయట నిద్రిస్తున్న మహిళలను ముందుగా గుర్తించేవారు. అదును చూసి ఎలక్ట్రిక్ వైర్ కట్టర్‌తో మెడలోని బంగారు గొలుసును కట్ చేసి క్షణాల్లో అపహరించేవారు. అనంతరం ద్విచక్ర వాహనాలపై అక్కడి నుంచి ఉడాయించేవారు.కొన్ని నేరాలకు ముందు బైక్‌లను చోరీ చేసి.. వాటిపైనే చైన్ స్నాచింగ్‌లకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది.10 కేసుల గుట్టు విప్పిన విచారణనిందితుల విచారణతో దమ్మపేట, బూర్గంపాడు, పాల్వంచ రూరల్, టేకులపల్లి, కొమరారం, జూలూరుపాడు, చంద్రుగొండ పోలీస్‌స్టేషన్ల పరిధిలో నమోదైన 10 కేసులకు సంబంధించిన కీలక ఆధారాలు లభించాయి. చోరీ చేసిన బంగారు ఆభరణాలను నిందితులు తమ వద్ద ఉంచుకోకుండా.. ముఠాకు సహకరిస్తున్న మహిళల వద్ద దాచిపెట్టినట్లు తేలింది.దమ్మపేటలో వృద్ధ మహిళ నుంచి బంగారు నానుతాడు అపహరణ, బూర్గంపాడులో ఓ బైక్, పాల్వంచ రూరల్‌లో మరో బైక్ చోరీ చేసిన అనంతరం.. అదే వాహనాలతో పలు ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.ప్రధాన నిందితుడిపై 83 కేసులు!అశ్వారావుపేట మండలం ఉసిర్లగూడెం గ్రామానికి చెందిన సున్నం నాగేంద్రబాబు (35)పై 83 దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు పోలీస్‌స్టేషన్లలో అతడిపై కేసులు నమోదయ్యాయి.అతడితో పాటు వల్లూరి శాంతరాజు అలియాస్ రాజు, ఉకే భద్రం అలియాస్



వీరభద్రం, బెత్తి కార్తిక్, ఊర లింగయ్య, బెత్తి ఆదిలక్ష్మి , కల్లూరి లావణ్య, అల్లం సారమ్మ అలియాస్ సర్లమ్మలను పోలీసులు అరెస్టు చేశారు. శాంతరాజుపై 11, లింగయ్యపై 12 దొంగతనం కేసులు ఉన్నట్లు వెల్లడించారు.మరొకడు పరారీ.. అంతర్రాష్ట్ర నేరగాడుపల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం మాధాల గ్రామానికి చెందిన తమ్మిశెట్టి బాలవీరస్వామి (50) ఈ కేసుల్లో మరో నిందితుడు. ప్రస్తుతం పరారీలో ఉన్న అతడిని అంతర్రాష్ట్ర నేరగాడిగా గుర్తించారు. ప్రత్యేక బృందాలు అతడి కోసం గాలిస్తున్నాయి.24 గ్రాముల చైన్ స్వాధీనంచంద్రుగొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సీతాయిగూడెం కేసులో ప్రధాన నిందితుడి నుంచి 24 గ్రాముల బంగారు చైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇతర కేసుల్లో చోరీ చేసిన ఆభరణాలను కూడా వివిధ ప్రాంతాల్లో దాచిపెట్టినట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు.పోలీసు బృందాలకు ఎస్పీ అభినందనవరుస చైన్ స్నాచింగ్ కేసులను ఛేదించి నిందితులను అరెస్టు చేయడంతో పాటు భారీగా చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు. జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ప్రజల భద్రతకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటారని తెలిపారు.కేసుల ఛేదనలో పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్, అశ్వారావుపేట సీఐ నాగరాజు, ఎస్ఐలు రాజేశ్‌కుమార్, యయాతిరాజు, బాలస్వామినాధం, దేవ్‌సింగ్, హెచ్‌సీ ప్రసాద్, పీసీలు వెంకట్, ధర్మారావు, లక్ష్మయ్య, రామకృష్ణారెడ్డి, బాలకృష్ణ, నరసింహారావు, డబ్ల్యూపీసీ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 39 నూతన విద్యుత్ సబ్ స్టేషన్ లు మంజూరు

**ఖమ్మం, ఆగస్టు 14, నేటి శుభోదయ :**
జిల్లాలో ఎలాంటి అంతరాయలు లేకుండా నిరంతరం విద్యుత్ ను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఈ.ఇనుగుర్తి శ్రీనివాసచారీ పేర్కొన్నారు. మండలం లోని నాచేపల్లి నూతనంగా మంజూరైన విద్యుత్ సబ్స్టేషన్ కు అవసరమైన స్థలం ను శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఓ ప్రవేట్ చెరువు విద్యుత్ కేపాసిటి పెంపు కోసం చేసుకున్న దరఖాస్తు ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేయటమే సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. అందులో భాగంగాను కొత్తగా 39 విద్యుత్ సబ్ స్టేషన్ లను మంజూరు చేసినట్లు తెలిపారు. వాటిలో ప్రస్తుతం 9 నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నట్లు తెలిపారు. అతి కొద్ది కాలంలోనే జిల్లా కు మొత్తం 41 విద్యుత్ సబ్ స్టేషన్ లు మంజూరు చేసినట్లు తెలిపారు. వాటిలో మూడు సబస్టేషన్ లలో ఇప్పటికే విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా మార్చి 20 నాటికి అన్ని సబ్స్టేషన్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. జిల్లాలో కొత్తగా విద్యుత్ ఈవీ చార్జింగ్ స్టేషన్ల కు దర



ఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. వాటి స్థలం ను పరిశీలించి తగిన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. 132 బై 33 విద్యుత్ సబ్ స్టేషన్ లను ప్రతీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున మంజూరు చేయాలని ప్రతిపాధనలు పంపినట్లు తెలిపారు. వాటిలో ఎర్రుపాలెం లో టెండర్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ డీఈఈ (ఆపరేషన్) చింతమళ్ల నాగేశ్వరరావు, ఏడీఈ (కమర్షియల్) నాగమల్లేశ్వరరావు, ఏడీఈ (ఆపరేషన్) వెంకట్, నేలకొండపల్లి ఏఈ గుద్దేటి రవి తదితరులు పాల్గొన్నారు.

# టోల్ గేట్ సిగ్నల్ పని చేయక

**ఖమ్మం, ఆగస్టు 14, నేటి శుభోదయ :**
టోల్ గేట్ పంచాయతీలకు వేదిక గా మారుతుంది. సిగ్నల్ పని చేయక జాప్యం కావటంతో వెనక ఉన్న కారు డ్రైవర్ హారన్ కొట్టినందుకు తీవ్ర స్థాయి లో పంచాయతీ జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని పైనంపల్లి వద్ద ఉన్న టోల్ గేట్ వద్ద శుక్రవారం ఇరువర్గాలు బాహాబాహీ కి పాల్పడ్డారు. ఖమ్మం నుంచి కోదాడ వైపు వెళ్తున్న సమయంలో టోల్ గేట్ వద్ద సిగ్నల్ పని చేయకపోవటంతో గేట్ వద్ద వేచి ఉండాల్సి వచ్చింది. దీంతో కారు లోని యాజమానులు, టోల్ గేట్ వారి తో వాగ్వివాదం కు దిగారు. అదే సమయంలో వెనక నుంచి వచ్చిన మరో కారు హారన్ ను కొడుతూ కారు ఎంత సేపు 'ఉంటారు. ముందుకు పోనీయాలని పదే పదే హారన్ కొడుతున్నారు. ఈ నేపధ్యంలో ముందుగా ఉన్న కారు వారు వచ్చి ఎందుకు అలా హారన్ కొడుతున్నావని నిలదీశారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాదన "తీవ్ర స్థాయికి చేరుకుంది. అసభ్య పదజాలంతో దూషించుకున్నారు. ఒకరి పై ఒకరు మీదకు దూసుకొస్తూ సవాల్ ప్రతీ సవాల్ లు విసురుకున్నారు. పరిస్థితి ఉద్రిక్త



తంగా మారుతున్న తరుణంలో టోల్ గేట్ సిబ్బంది వచ్చి ఇరువర్గాలకు నచ్చచెప్పటంతో పంచాయతీ ముగిసింది. టోల్ గేట్ సిబ్బంది నిర్లక్ష్యం వలన ఇలాంటి పంచాయతీలు నిత్యం జరుగుతున్నాయి. ఇప్పటికైనా జాతీయ రహదారి అధారిటీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# చైన్ స్నాచర్ కు మూడేళ్ల ఆరు నెలలు జైలు శిక్ష : ఇన్స్పెక్టర్ మోహన్ బాబు

**ఖమ్మం, ఆగస్టు 14, నేటి శుభోదయ :**
ఒంటరిగా వెళ్లే మహిళలను లక్ష్యంగా చేసుకుని, వారి మెడలో ఉన్న బంగారు ఆభరణాలను బలవంతంగా లాక్కుని పారిపోయిన కేసులోని నిందితుడికి మూడవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ అర్వ ప్రవీణ్ మూడేళ్ళ ఆరు నెలల జైలు శిక్ష విధించినట్లు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే..ఖమ్మం నగరంలోని ఖానాపురం ప్రాంతానికి చెందిన వల్లభి లలిత, 58సం, అనే మహిళ ఈ ఏడాది జనవరి 8 రాత్రి సమయంలో ఖమ్మం రైల్వే ఓవర్ బ్రిడ్జి ట్రంక్ రోడ్ సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి మెట్లు ఎక్కుతున్న సమయంలో, గుర్తుతెలియని వ్యక్తి ఆమె మెడలో ఉన్న సుమారు 20 గ్రాముల బంగారు పుస్తెలతాడును బలవంతంగా లాక్కొని పరారయ్యాడు. చోరీకి గురైన బంగారు పుస్తెలతాడు విలువ సుమారు రూ.60,000/- ఉంటుందని బాధితురాలు ఖమ్మం త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నెంబర్ 55/2026, యు/ఎస్ 304(2) బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితుడు ఈదరబోయిన సుమన్ 39 సం, వృత్తి ఆటో డ్రైవర్, లేబర్ కాలనీ, చింతల్, వరంగల్, స్వస్థలం పాండురంగాపురం, ఖమ్మంగా గుర్తించి అరెస్టు చేసి, న్యాయస్థానంలో చార్జ్‌షీట్ దాఖలు చేశారు.ఖమ్మంలోని అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం నందు మేజిస్ట్రేట్ అర్వ ప్రవీణ్ సాక్షుల/పంచుల వాంగ్మూలాల ఆధారంగా కేసు విచారణ అనంతరం నిందితుడిపై నేరం రుజువైనందున 3 సంవత్సరాల 6 నెలల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.30,000/- జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 6 నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పు వెల్లడించారు.ఈ కేసులో సమర్ధవంతంగా దర్యాప్తు నిర్వహించి, సాక్ష్యాధారాలను న్యాయస్థానంలో ప్రవేశపెట్టిన దర్యాప్తు అధికారి కే సురేష్, సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, ప్రభుత్వ న్యాయవాది ఎస్ గాయత్రి, సిడిఓ వి రామకృష్ణ, కోర్టు లైజన్ అధికారులు కే శ్రీకాంత్, ఎస్ ఐ డి నాగేశ్వరరావు, హెచ్ సి లను ఖమ్మం పోలీస్ కమిషనర్ అభినందించారు.

# బేబీ మూన్ పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్



**ఖమ్మం, ఆగస్టు 14, నేటి శుభోదయ :**
నగరంలోని బేబీ మూన్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్‌ను శుక్రవారం ఘనంగా నిర వ్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కేసా సుగుణ, కేసా కళ్యాణి ఉదయం 10 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ ఫుడ్ స్టాల్స్‌లో స్వదేశీ, విదేశీ రుచులతో కూడిన అనేక రకాల వంటకాలను ప్రదర్శించారు. నేటి యువత ఫాస్ట్‌ఫుడ్ వంటకాలైన బర్గర్, పిజ్జా, ఫ్రెంచ్ ఫ్రైస్, నూడిల్స్, పానీపూరి వంటి వాటికి అలవాటు



పడుతూ సంప్రదాయ ఆహారమైన చద్దన్నం, గంజి, రాగులు, సజ్జలు, చిరుధాన్యాలను దూరం చేసుకుంటున్నారని, సంప్రదాయ ఆహారపు అలవాట్ల వైపు యువతను మళ్లించేందుకు ఫుడ్ ఫెస్టివల్ దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కేసా భాస్కర్ మాట్లాడుతూ వివిధ రకాల రుచికరమైన వంటకాలను ఒకే వేదికపై ప్రదర్శించడం ద్వారా ఆహారంతో పాటు వివిధ సంస్కృతులను పరిచయం చేయవచ్చన్నారు. కొత్త రుచులు, విభిన్న సంస్కృతులు ప్రజలను కలుపుతూ ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రతి వంటకం వెనుక ఉన్న సంప్రదాయం, చరిత్రను తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. సంగీతం, నృత్యం, ఆటపాటలతో ఫుడ్ ఫెస్టివల్ ఉత్సాహభరితంగా సాగిందని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని వివిధ రకాల వంటకాలను ఆస్వాదిస్తూ ఆనందంగా గడిపారు.

## రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**ఖమ్మం, ఆగస్టు 14, నేటి శుభోదయ :** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 28, 29, 51వ డివిజన్లలో కొనసాగుతున్న రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్డు ప్యాచ్ వర్క్ పనుల పురోగతిని పరిశీలించి, పనుల నాణ్యతపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లపై ఏర్పడిన గుంతలను పూర్తి స్థాయిలో పూడ్చి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నాణ్యతా ప్రమాణాలతో పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.నగరంలోని రోడ్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, దెబ్బతిన్న రోడ్లను గుర్తించి అవసరమైన చోట్ల ప్యాచ్ వర్క్ పనులు చేపట్టాలని సూచించారు. వర్షాల కారణంగా రోడ్లు దెబ్బతిన్న ప్రాంతాల్లో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు కెనాల్ లో చేపల వేట



**ఏన్కూర్, ఆగస్టు 14, నేటి శుభోదయ :** సీతారామ ప్రాజెక్ట్ రాజీవ్ కెనాల్ లింకులు గత రెండు రోజులుగా స్థానికులు చేపల వేట ప్రారంభించారు. నీరు పూర్తిగా తగ్గడంతో చేపల వేటకు అనుకూలంగా ఉందని స్థానికులు తెలిపారు. కొందరు అవసరాలకు వినియోగించుకొని మరి కొందరు విక్రయిస్తున్నట్లు తెలిసింది. సీతారామ ప్రాజెక్టు లోతు అంచనా వేసి చేపల వేటకు వెళ్లాలని పలువురు స్థానికులు సూచిస్తున్నారు. పెద్ద సంఖ్యలో యువకులు, వృద్ధుల తో సహా చేపల పట్టడంలో నిమగ్నమయ్యారు.

## బీఆర్ఎస్ హయాంలో ఖమ్మం అభివృద్ధి పురోగమనం



**ఖమ్మం, ఆగస్టు 14, నేటి శుభోదయ :** స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆకాంక్షించారు. శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజా సంక్షేమంతో పాటు మౌలిక వసతులు, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, పట్టణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, ఉపాధి రంగాల్లో అనేక కీలక కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఖమ్మం జిల్లా, ఖమ్మం నగర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత లభించడంతో గణనీయమైన పురోగతి సాధించామని పేర్కొన్నారు. తన మంత్రిత్వ కాలంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఖమ్మం ప్రజల ప్రయోజనాలను, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోడ్లు, వంతెనలు, డ్రైనేజీ, తాగునీరు, ప్రభుత్వ భవనాలు, పట్టణ సుందరీకరణ, గ్రామీణ మౌలిక వసతులు తదితర రంగాల్లో అనేక అభివృద్ధి పనులను చేపట్టామని వివరించారు.ఖమ్మం జిల్లాలో సాగునీటి విస్తరణకు బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని సీతారామ ఎత్తిపోతల పథకం, భక్త రామదాసు ఎత్తిపోతల పథకం వంటి కీలక ప్రాజెక్టుల ద్వారా సాగునీటి సౌకర్యాన్ని విస్తరించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ, సాగునీటి వనరుల బలోపేతం, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ సురక్షిత తాగునీరు అందించే దిశగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నాయని తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఖమ్మం నగరం, జిల్లా పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు భవిష్యత్ అభివృద్ధికి బలమైన పునాదులు ఏర్పడ్డాయని మాజీ మంత్రి పువ్వాడ పేర్కొన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను కొనసాగించడంతో పాటు వాటిని మరింత విస్తరించి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కొత్త ప్రాజెక్టులు, మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి సూచించారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక సమానత్వం దిశగా ముందుకు సాగాలని బీఆర్ఎస్ ప్రభుత్వం ఖమ్మం జిల్లాకు అందించిన అభివృద్ధి పునాదులపై మరింత ప్రగతిని సాధించి, ఖమ్మం జిల్లా, ఖమ్మం నగరం రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## సాంకేతికతతో ఖాతాల నిర్వహణలో సమూల మార్పులు

**నేరెడ్‌మెట్, ఆగస్టు 14, నేటి శుభోదయ :** ఖాతాల నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానం కీలక మార్పులకు దోహదం చేస్తోందని ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్, భారతీయ అకౌంటింగ్ అసోసియేషన్ హైదరాబాద్ శాఖ కార్యదర్శి సీఏంఏ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి అన్నారు. సాంకేతికతతో ఖాతాల నిర్వహణ వేగవంతంగా, సమర్థవంతంగా మారుతున్నా.. పారదర్శకత, జవాబుదారీతనం, వృత్తిపరమైన నైతికతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.సైనిక్‌పురిలోని భవన్స్ వివేకానంద కళాశాలలో వాణిజ్యశాస్త్ర శాఖ ఆధ్వర్యంలో భారతీయ అకౌంటింగ్ అసోసియేషన్ హైదరాబాద్ శాఖ సహకారంతో శుక్రవారం 'సాంకేతికత ఆధారిత ఖాతాల నిర్వహణలో నూతన ఆవిష్కరణలు' అంశంపై ఒకరోజు జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక



నైపుణ్యంతో పాటు వృత్తిపరమైన విలువలు, నైతిక బాధ్యతలను పాటిస్తూ భవిష్యత్ ఖాతాల నిపుణులు విశ్వసనీయతను పెంపొందించుకోవాలన్నారు.సదస్సులో 162 మంది నమోదు చేసుకోగా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాల నుంచి అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. సాంకేతికత ఆధారిత నూతన ఆవిష్కరణలు, ఖాతాల నిర్వహణపై పరిశోధనా పత్రాలను సమర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీఎస్‌వీఆర్‌కే చౌదరి, వాణిజ్యశాస్త్ర శాఖాధిపతి డాక్టర్ ఎల్.వి. కమలాదేవి, ప్రొఫెసర్ ఇంద్రకంటి శేఖర్, ప్రొఫెసర్ డి. ఒబుల్ రెడ్డి, ప్రొఫెసర్ ఎ. పాట్రిక్ తదితరులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన పలువురు ఆచార్యులు పాల్గొన్నారు.

## భాస్వరం లభ్యతకు జీవ ఎరువుల వినియోగం కీలకం.. ప్రాజెక్ట్ డైరెక్టర్ మధు మోహన్

**శామీర్ పేట, ఆగస్టు 14, నేటి శుభోదయ :** నేలలో మొక్కలకు అందుబాటులో లేని భాస్వరం నిల్వలను కరిగించి, పంటలకు సులభంగా అందే రూపంలోకి మార్చడంలో ఫాస్ఫేట్ సోలబలైజింగ్ బ్యాక్టీరియా (పీఎస్‌బీ) కీలకంగా పనిచేస్తుందని వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ప్రాజెక్టు డైరెక్టర్ మధుమోహన్ తెలిపారు. పీఎస్‌బీ వినియోగంతో రసాయనిక భాస్వర ఎరువుల వినియోగాన్ని తగ్గించి సాగు ఖర్చులను నియంత్రించవచ్చని పేర్కొన్నారు.వ్యవసాయ సాంకేతిక



యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో బొంరాస్పేట్ గ్రామంలో శుక్రవారం వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. రైతు సింగిరెడ్డి సీతారామ్‌రెడ్డి వెదజల్లే పద్ధతిలో సాగు చేసిన వరి పొలాన్ని సందర్శించిన మధుమోహన్ పీఎస్‌బీ వినియోగం, దాని ప్రయోజనాలను రైతులకు వివరించారు.నేలలో సహజంగా భాస్వరం ఉన్నప్పటికీ, కొంత భాగం మొక్కలకు నేరుగా అందుబాటులో లేని కరగని రూపంలో ఉంటుందని తెలిపారు. పీఎస్‌బీ వంటి ఉపయోగకరమైన సూక్ష్మజీవులు ఆ భాస్వరాన్ని కరిగించి మొక్కలు సులభంగా గ్రహించే రూపంలోకి మారుస్తాయని వివరించారు. ఫలితంగా పంటకు అవసరమైన భాస్వరం సమర్థంగా అందడంతోపాటు నేల సారాన్ని మెరుగుపరచడంలో జీవ ఎరువులు దోహదపడతాయన్నారు.పీఎస్‌బీని వినియోగించడం ద్వారా ఎస్ఎస్‌పీ, డీఏపీ వంటి రసాయనిక భాస్వర ఎరువులపై ఆధారపడటాన్ని కొంత మేర తగ్గించవచ్చని చెప్పారు. రైతులు శాస్త్రీయ పద్ధతులను అవలంబించి జీవ ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారి సుధీర్‌కుమార్, రైతులు అంజిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాంబాబు, కుమార్, గోపాల్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.







Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620